18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 16 నవంబర్ 2024 | పేజీలు 14






పెన్నహోబిలం క్షేత్రంలో...

# కార్తీక జ్వాల దీపోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శుక్రవారం జ్వాలా తోరణం తంతు శాస్త్రోక్తంగా జరిపారు. తొలుత కార్తీక పౌర్ణమి సాయం సంధ్యా సమయాన అర్చకులు దీపదేవత ( లక్ష్మి ) కు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీప స్థంభం పై ఆకాశ దీపం వెలిగించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు మాట్లాడుతూ కార్తీక జ్వాల దీప దర్శనం తో ప్రజలకు సుఖశాంతులు ప్రాప్తిస్తాయని తెలిపారు. దీప కాంతులు ఎంతవరకు ప్రసరిస్తే అంతవరకు ఆ ప్రాంతమంతా సుఖశాంతులతో వర్ధిల్లుతుందని కార్తీక పురాణాల్లో చెప్పబడిందని ప్రధాన అర్చకులు భక్తాదులకు వివరించారు. కార్తీక జ్వాల దీప దర్శనార్థం భక్తులు పెన్నహోబిలం ఆలయానికి పెద్ద ఎత్తున పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అంతకుమునుపు వేకువ జామునే ఆలయ

మిగతా 4లో


అధిక మోతాదులో **యాంటిబయొటిక్స్ వాడకం తగ్గించాలి** డియంహెచ్ఓ డా.ఈ.బి.దేవి. 04

సమావేశాన్ని బహిష్కరించిన **టిడిపి కౌన్సిలర్లు..** కోరం లేక వాయిదా పడిన కౌన్సిల్ సమావేశం... 05

మాదక ద్రవ్యాలపై **అవగాహన కల్పించాలి** జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి 08






భూసేకరణ భూములను

## పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుత్తి ఆర్ యస్ పత్తికొండ రోడ్డు నందు రైల్వే డబుల్ లైన్ కేటాయించిన భూసేకరణ భూముల ను జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ శు క్రవారం పరిశీలించారు. గుత్తి నుండి పెండేకల్లు కు చేట్నేపల్లి గ్రామ రెవిన్యూలో రైల్వే డబుల్ లైన్ కోసం కేటాయించిన భూములను పరిశీలించి భూమికి సంబంధించిన వివరాలను తహశీల్దార్ ఓబులేసు, సర్వేయర్ శేషాసాయిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని అహుడ కేటాయించిన భూముల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సెక్షన్ ఆఫీసర్ విమలేష్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు సురేంద్ర, రాజేష్‌తో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్హతతో నైపుణ్యత కలిగిన

## యూత్ మహిళ అభివృద్ధికి జేసీ అవకాశం





**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్య అర్హతతో నైపుణ్యత కలిగిన యూత్ మహిళ లు వ్యాపార రంగంలో అభివృద్ధి చెందడానికి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలోని శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహిళా అభివృద్ధి ధ్యేయంగా పట్టణంలోని వద్ది షోరూం ఎదురుగా ఉన్న పార్కింగ్ స్థలంలో హైదరాబాద్ సిటీ తరహాలో షాపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. షాపులో ఏర్పాటుకు హైదరాబాద్ వారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. అతి త్వరలోనే వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పది అడుగుల వెడల్పు, 13 అడుగుల పొడవుతో వీటిని నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వ్యాపార నిర్వహణకు తీసుకున్న షాపులను బాడుగకు ఇవ్వడం కానీ, అమ్మడం కానీ చేయడానికి వీలు ఉండదన్నారు. షాపుల దరఖా స్తు కోసం త్వరలో సంప్రదించ వలసిన నంబ ర్లను విడుదల చేస్తామన్నారు. అలాగే పట్టణ పరిధిలో ఇలాంటి షాపింగ్ మాల్స్ దాదాపు 70 ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు వ్యాపార అభివృద్ధి కోసం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అహుడ చైర్మన్ గా నియమితులై అనంతపురం లోని తన స్వగృహానికి విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శుక్రవారం ఉదయం నుండి ఆయన ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన జిల్లా సహకార దర్శి దేవరకొండ జయమ్మ, జనసేన వీర మహిళలు తార శైలజ లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణదుర్గం జనసేన నాయకులు బాల్యం రాజేష్, జనసేన జిల్లా కార్యదర్శి నరస య్య లు టిసి వరుణ్ ను శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జనసేన నగర కార్యదర్శి కె విశ్వనాథ్ టీసీ వరుణ్ ను కలిసి జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. జనసేన నాయకులు ఆకుల అశోక్, ఆకుల హరి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో వీర మహిళలు జనసేన నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలువురు నాయకులు కార్యకర్తలు టీసీ వరుణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

భూ హక్కు పోరాటయోధుడు

# భగవాన్ బిర్సా ముండా

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురము మేజర్ న్యూస్:** భూ హక్కు పోరాటయోధుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవం కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజన ముద్దుబిడ్డ భూ హక్కు పోరాటయోధుడు భగవాన్ బిర్సా ముండ గిరిజన ముద్దుబిడ్డ అని, భూ హక్కు పోరాటయోధుడు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఒక వ్యక్తి గిరిజనుల కోసం వారి భూహక్కు కోసం అతి చిన్న వయసులో పోరాడి 25 సంవత్సరాలకే

మిగతా 2లో

చిత్రలేఖనంలో

## ప్రతిభను చాటుతున్న

ఎల్ఆర్జి విద్యా సంస్థల్లో చదువుతున్న దివ్యకు అభినందనల వెల్లువ



05

## అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు పవన్ కళ్యాణ్ చిత్రపటం బహూకరించిన విశ్వనాథ్



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టీసీ వరుణ్ ను శుక్రవారం జనసేన నగర కార్యదర్శి కె విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వస్త్రాన్ని టీసీ వరుణ్ కు కప్పి, జనసేన జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించారు. టీసీ వరుణన్న ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని విశ్వనాథ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల అశోక్, ఆకుల హరి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ కు జనసేన పార్టీ నాయకులు ఆకుల అశోక్, ఆకుల హరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం టిసి వరుణ్ స్వగృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో అహుడ పాత్ర ఎంతో కీలకమైంది అన్నారు. టీసీ వరుణ్ ఎంతో సమర్థవంతంగా ఈ సంస్థ ను ముందుకు నడిపిస్తారని ఆకుల అశోక్, ఆకుల హరి ఆకాంక్షించారు. టీసీ వరుణ్ ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని వారు అభిలాషించారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గుంతకల్లు శాఖా గ్రంథాలయము నందు కూడా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా ఎస్‌కెపి జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం మరియు సీనియర్ పాత్రికేయులు గోపి విచ్చేసారు. ఈ కార్యక్రమం నందు 60 మంది పాఠశాల పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలే కాకుండా గ్రంథాలయం లోని అన్ని రకముల పుస్తకములును చదివి విజ్ఞానంను పెంచుకోవాలని, సెల్ చూసే అలవాటు తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి గ్రేడ్1 పి. కమ్మన్న, సహా గ్రంథాలయాధికారిని శ్రీమతి హేమలత, రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దీపం - ఆధ్యాత్మిక నిర్వచనం
# ఘనంగా లక్ష దీపారాధన



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవాయలంలో శుక్రవారం రాత్రి లక్ష దీపారాధన కన్నులపండువగా జరిగింది. ప్రతి ఏడాది కార్తీక మాసం పౌర్ణమి రోజున లక్ష దీపారాధన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. లక్ష దీపారాధనను పురస్కరించుకుని వేకువజామునే గణపతి పూజ, పంచామృతాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు లక్ష దీపారాధన మహోత్సవం చేపట్టారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో జ్వాలాతోరణం కన్నులపండువగా జరిగింది. ఆలయం ప్రాంగణం శివనామస్మరణలతో మారుమ్రోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

## గ్రంథాలయాలు
# ఆధునిక దేవాలయాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని విద్యార్థులు, నిరుద్యోగులు వాటిని సద్వినియోగం చేసుకుని వాటి ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఉరవకొండ శాఖ గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి రమ ఆదేశాల మేరకు శాఖ ఉరవకొండ గ్రంథాలయం లో శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు రావడం అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలతో పాటు రిఫరెన్స్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను ఇప్పటినుంచే చదవడం అలవాటుగా చేసుకోవాలని చెప్పారు. మంచి పుస్తకం మంచి స్నేహితునితో సమానమని, చిరిగిన చొక్కా అయినా తొడుక్కో- ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న పెద్దల సూక్తిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని గుర్తు చేశారు. పత్రికలు చదవడం అలవాటుగా చేసుకుంటే ప్రపంచంలో నలుమూలల్లో జరిగే అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవచ్చని సూచించారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం అనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపించే సాధనమే పుస్తకమని గ్రంథాలయ అధికారి ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలు ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## భూ హక్కు పోరాటయోధుడు
# భగవాన్ బిర్సా ముండా

▸▸ మొదటి పేజీ తరువాయి



జీవితాన్ని కోల్పోయిన వ్యక్తిని కొనియాడారు. ఇది చాలా పెద్ద త్యాగమని అన్నారు. ఇండియన్ ఫ్రీడమ్ స్ట్రగుల్ లో శాస్త్రవేత్తలు పుస్తకాలలో రాసేటప్పుడు వారికి ఒక ఆలోచన వచ్చిందని, మనం పట్టణ ప్రాంతంలో జరిగినటువంటి సంఘటనలు గురించి రాశాము కానీ అటవీ ప్రాంతాలలోని అనేకమంది గిరిజనులు చేసిన ఉద్యమాలు చేసిన వారి గురించి రాయలేదని, అలాంటి వారి గురించి అప్పుడు రాయడం జరిగిందన్నారు. తాను సివిల్ సర్వీసెస్ కి ప్రిపేర్ అవుతున్నప్పుడు ఇండియన్ ఫ్రీడమ్ స్ట్రగుల్ అనే అధ్యాయము ఒకటి జోడించబడినదని, దీనిని కేంద్ర ప్రభుత్వం అనేక గొప్ప వారిని సమాజానికి తెలియచేసే గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే భగవాన్ బిర్సా ముండా గారి 150 జయంతిని ఈ రోజున జరుపుకుంటున్నామని, భగవాన్ బిర్సా ముండా గిరిజన భూహక్కుల కోసం వీరు పోరాడారని, గ్రామాలలో, పట్టణాలలో ఉన్న ప్రజలకు పట్టాదారు పాసుపుస్తకాలు ప్రభుత్వం ద్వారా వచ్చేవని, అప్పుడు వారికి భూమిపై హక్కు ఉండేదని, కానీ గిరిజనులు ప్రకృతిలో ఒకరై ప్రకృతిలో భాగంగా ఉంటూ అడవి, కొండలు, గుట్టలు వాగులు, వంకలు, నదులు అక్కడున్నటువంటి చేపలను పట్టుకుని, పండ్లని సేవిస్తూ ఆ హక్కులని అనుభవించే వారికి ఏ హక్కు ఇవ్వాల్సిన అవసరం లేదని, బ్రిటిష్ వారు సంపదను దోచుకెళ్లేవారని, దీనిని గమనించిన భగవాన్ బిర్సా ముండా ప్రభుత్వంపై పోరాటం చేశారన్నారు. ఫారెస్ట్ రైట్ యాక్ట్ (ఎఫ్ఆర్ఏ ) అనునది ఈయన చేసిన కృషి వల్ల వచ్చిందన్నారు. అల్లూరి సీతారామరాజు ఉద్యమం చేసిన దానికంటే ముందుగానే వీరు ఉద్యమం చేశారన్నారు. ఒక టేకు మొక్క నా భూమిలో ఉంటే అది నా హక్కు బ్రిటిష్ వాళ్ళు దానిని ఏ విధంగా తీసుకెళ్తారని దానిలో నాకు కూడా భాగం రావాలనే విధంగా గిరిజన హక్కుల కోసం మాట్లాడి పోరాడిన వారు భగవాన్ బిర్సా ముండా. గతంలో నేను రంపచోడవరం, పార్వతీపురం గిరిజన ప్రాంతాలలో రెండు సంవత్సరాలు పని చేశానని, గిరిజనుల గురించి నాకు అవగాహన ఉందన్నారు. పరిపాలనలో గిరిజనులపై చిత్తశుద్ధి ఉండాలని విషయాన్ని నేను నేర్చుకున్నానని, ముఖ్యమంత్రివర్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు భరత్ గారు, జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌వీరందరూ నేతృత్వంలో జిల్లా అధికారులు అందరూ జిల్లాలో చిత్తశుద్ధితో పనిచేసే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి గిరిజన పిల్లలు చదువుకోవాలని, డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం తెచ్చుకొని మీ కాళ్ళ మీద మీరు నిలబడే విధంగా చూడాలని, అప్పుడే ఒక ఉద్యోగం వస్తే ఒక కుటుంబం బాగుపడుతుందని, అలా మీ కుటుంబాన్ని అభివృద్ధిలో తీసుకొని వచ్చే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గిరిజనులపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలిపారు. భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ధర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఈ పథకం మన జిల్లాలో మూడు గ్రామాలను ఎంపిక చేశారని, గుంతకల్లు, గుండాల తాండ, వజ్రకరూర్ మండలంలోని వెంకటంపల్లి, సింగనమల మండలంలోని చిన్నవరం గ్రామాలలో దీనికి సంబంధించి లబ్దిదారులను గుర్తించి ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలోల, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఫిషరీష్ డిడి శ్రీనివాస్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హౌసింగ్ ఏడి శైలజ, గిరిజన నాయకులు కేశా నాయక్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు కేజీల వెండితో నాగాభరణం వితరణ చేసిన రిటైర్డ్ టీచర్ శేషారెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన కనేకల్ మండల ప్రజలు ఆరాధ్య దైవముగా తెలుసుకుంటున్న శ్రీ చిక్కణ్ణేశ్వరస్వామికి తిమ్మసముద్రం నారాయణప్ప కుమారుడు రిటైర్డ్ శేషారెడ్డి స్వామివారికి 2 కేజీల 16 గ్రాములు బరువు గల వెండి నాగాభరణం చేయించి శుక్రవారం ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ పని సమ్మత అభిషేకం రుద్రాభిషేకం ఆకు పూజ నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వీరస్వామి తెలిపారు. అనంతరం ప్రసాదం వినియోగించారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన



కనేకల్లు, మేజర్ న్యూస్ : గ్రంథాలయ వారోత్సవాల లో పుస్తక ప్రదర్శన కనేకల్ శాఖా గ్రంథాలయం నందు శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాల అధికారి ఉన్నారు స్వామి మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో - ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ పుస్తకము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలని, నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు- కథల పుస్తకాలు, ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి టి వన్నూరు స్వామి, ఉపాధ్యాయులు,స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం
### - ఎంపీడీవో కుల్లాయి స్వామి



కూడేరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల ఎంపీపీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయ అధికారులు తప్పకుండా సమావేశమునకు హాజరుకావాలని, తమ వద్ద ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు చేయబోయే సంక్షేమ పథకాలు, గ్రామాలలో ఉన్నటువంటి పలు సమస్యలపై అధికారులు ప్రజాప్రతినిధులు హాజరై పలు సూచనలు తెలియజేయాలని ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరుల సమావేశంలో మండల ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారులను మండల ప్రజా ప్రతినిధులను ఆయన కోరారు. ఉదయం 10 గంటలకు సమావేశం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

### జ్వాలా తోరణం వెలుగులో స్వామివారి దర్శనం

### శ్రీ గౌరీ దేవి ప్రతిమ ఏర్పాటు... పూజలు అందుకున్న గౌరీదేవి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర ఆలయము నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం శుక్రవారం కనుల పండుగ నిర్వహించారు. ఉదయం నుంచి పురోహితులు శ్రీ రామేశ్వర మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు పంచామృతాభిషేకం, మహా రుద్రాభిషేకం నిర్వహించి స్వామి వారి మూలవిరాట్ కు ప్రత్యేక పూలతో అలంకరించి అనంతరం భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం భక్తులతో శ్రీ రామేశ్వరాలయ ఆవరణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపారాధోత్సవం నిర్వహించారు ఆ కాంతులతో దేవాలయం అతి సుందరంగా కనుల పండుగగా కనిపించింది. అలాగే శ్రీ గౌరీ దేవి ప్రథమ ఏర్పాటు చేసి శ్రీ గౌరీ దేవి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి భక్తుల నడుమ పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు జ్వాలాతోరణం ఏర్పాటు చేసి ఆ కాంతితో స్వామివారి ప్రతిభను తిలకించి ప్రత్యేక అనుభూతిని పొంది స్వామివారి కృపకు పాత్రులైనారు. ఈ కాంతిలో స్వామివారిని దర్శించుకుంటే భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని అపారమైన నమ్మకం, అందువల్ల స్వామివారిని దర్శించుకొనుటకు భక్తులు పోటీ పడ్డారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదలను కమిటీ సభ్యులు అందించడం జరిగింది పై పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మహిళా భక్తులు కోలాటం కూడా నిర్వహించారు. వచ్చిన భక్తులతో దేవాలయం నందు సందడి నెలకొంది. ఇంకా రెండు రోజులు పాటు శ్రీ గౌరీ దేవి పూజా కార్యక్రమాలు ఉంటాయని కావున రెండు రోజులు భక్తులు గౌరీదేవి పూజ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు.

## యాడికిలో కొనసాగుతున్న గ్రంధాలయ వారోత్సవాలు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పంచాయతీ కార్యాలయ ఆవరణ యందు ఉన్న గ్రంథాలయం నందు అధికారి మధు ఆధ్వర్యంలో గ్రంధాలయ వారోత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పూలమాల సమర్పించి పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొత్త రాయుడు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన గురించి విద్యార్థిని విద్యార్థులకు విపులంగా వివరించారు. గ్రంథాలయ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆ దశ నుండే గ్రంథాలయాలకు వచ్చేలా, అలవాటు చేసుకుని పుస్తక పఠనం దినచర్యలో భాగమయ్యేలా ప్రణాళికలు రచించుకోవడంమంచి లక్షణంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వినయ్ కుమార్, పాఠకులు విరుపాక్షి, చాందు భాష, సాయి, రాజేష్, శ్రీనివాసులు, రాహుల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంపెర హెచ్.ఎల్.సి కెనాల్ డీప్ కట్‌ను పరిశీలించిన పరిటాల శ్రీరామ్.



బుక్కరాయసముద్రం (నార్పల )మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తుంపెర గ్రామ సమీపంలోనీ హెచ్ఎల్సి కెనాల్ డీప్ కట్ ను శుక్రవారం టిడిపి నాయకుడు ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు కెనాల్ డీప్ కట్ ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతానికి రావాల్సిన నీరు ఆ ప్రాంతానికి న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని రైతులు కూడా సమన్వయంతో వ్యవహరించి చివరి అయుకట్టు వరకు నీరు వెళ్లే విధంగా సహకరించాలని అన్నారు ఆయనతో పాటు పలువురు రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడుపులోకి కట్టెదూరి ప్రాణాపాయ స్థితిలో బాలుడు



కణేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం లోనీ తారక రాంనగర్ (కొట్టాల)కి చెందిన ఇర్ఫాన్ అని విద్యార్థి శుక్రవారం చింతకాయలు కోసం అని చింత చెట్టు ఎక్కి చింతకాయల కోస్తుండగా పట్టు తప్పి కింద సూపి గా ఉన్న మొద్ద పైన పడడంతో నడుము దగ్గర కట్టె లోపలకి దూరి ప్రాణాపాయస్థితిలో ఉన్న బాలుడిని స్థానికులు గమనించి హుటాహుటిన కణేకల్ మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకువెళ్లాలని చెప్పడంతో అనంతపురం తీసుకెళ్లగా అక్కడి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు కర్నూలుకు తీసుకువెళ్లాలని చెప్పినట్లు స్థానికులు తెలిపారు.

## విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

### విడపనకల్లు శాఖ గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని విడపనకల్లు శాఖ గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ శాఖ గ్రంథాలయంలో శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్వాతంత్ర సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి, వినోదానికి సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు, కథల పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. పుస్తక ప్రదర్శనకు హాజరైన విద్యార్థిని విద్యార్థులు అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను పఠనం చేశారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు విధిగా గ్రంథాలయానికి రావడం అలవాటుగా చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఇక్కడ అందుబాటులో ఉన్న వార్తా పత్రికలతో పాటు తమకు నచ్చిన పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని చెప్పారు. పొగాకు ఉత్పత్తులు, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శింగనమల నియోజకవర్గంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు





శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తాదులు ఘనంగా నిర్వహించారు. శింగనమల మండల వ్యాప్తంగా పలు పురాతన శివాలయాలలో శివ భక్తాదులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ శివపార్వతులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమి శుక్రవారం సందర్భంగా భక్తాదులు తెల్లవారుజాము నుంచే పుణ్యస్నానాలు ఆచరించి పూజలను చేశారు.దీంతో పలు ఆలయాలు భక్తులతో కిట కిటలాడిన కార్తీక పౌర్ణమి శోభ సంచతరించు కుంది. తెల్లవారుజాము నుంచే భక్తుల పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. దీంతో శైవక్షేత్రాలు భక్తులతో కిట కిటలాడాయి. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి శివాలయాల్లో మహా న్యాసం, ఏకాదశ రుద్రాభిషేకంతో పూజలు ప్రారంభమయ్యాయి. కార్తీకమాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దానధర్మాలు, ఉపవాసాలు అనంత పుణ్యఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది.. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్నా ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక ఆనందమయ వాతావరణం.పూజలు, అన్నదానం, జపం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా దీపారాధన శ్రేష్ఠమని, దీన్ని నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వపాపాలు తొలగిపోయి మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసురుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి గుర్తుగా శుక్రవారం తులసి చెట్టు వద్ద మహిళలు 365 వత్తులను నేతితో వెలిగిస్తారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో తలంటు స్నానం చేసి పూజలు చేసి ఆలయాలను సందర్శిస్తారు. శివుని ఆరాధించే భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రదోష కాలంలో స్వామికి అభిషేకం చేసి మారేడు దళాలతో పూజలు చేస్తారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శింగనమల చిన్నకాలువ వీధిలోని భవానిశంకరుల శివుడి సన్నిధిలో భక్తులు పోటెత్తారు. ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

## సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ

### అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 24 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బు కొఠారి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమనరీ,మెయిన్స్‌కు జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు విజయవాడలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బు కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నవంబర్ 24 లోపు ధరఖాస్తులను జిల్లా స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలని ఆమె తెలిపారు. 27న అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష, ఇందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు విజయవాడలోని శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. బీసీలకు 66శాతం, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు 14శాతం రిజర్వేషన్ చొప్పున ఎంపిక చేస్తారని తెలిపారు. సివిల్స్ ప్రిలిమనరీ, మెయిన్ పరీక్షలకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ బయోడేటాతో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కులు లిస్టులు, కుల, ఆధాయ ధృవీకరణ పత్రం, (తల్లితండ్రుల వార్షిక ఆదాయం రూ. 1.00,000లోపు) ఉండాలని, ఆధార్, బ్యాంకు పాస్‌బుక్,2 పాస్ట్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరిచి జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో అందచేయాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 08554-275575, సెల్ నెం. 7790043773కు సంప్రదించాలని సంచాలకులు ఖుష్బు కొఠారి తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు బిర్స ముండా 150 జయంతి వేడుకలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం తండా గ్రామంలో స్వాతంత్ర పోరాట సాంస్కృతిక వారోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీఓ నిర్మల కుమారి తెలిపారు.శుక్రవారం ఆదివాసి స్వాతంత్ర సమరయోధులు బిర్స ముండా 150 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆమె తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ నిర్మల కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అత్యంత మారుమూల ప్రాంతమైన గిరిజన గ్రామీణ ప్రాంతం తండా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామ ప్రజల నుండి సమాచారం సేకరించినట్లు తెలిపారు.నవంబర్ 15న జన జాతీయ గౌరవ దివాసుగా ప్రకటించడం జరిగిందని అన్నారు. తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు, టెలి కమ్యూనికేషన్, ఆరోగ్య సేవలు, విద్యుత్, గృహ నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పన కోసం సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిల్డిడిఓ లలితా బాయ్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి,తరిమెల వైద్యాధికారి శంకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, వెటర్నరీ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుర్వేద వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి,సిడిపిఓ ఉమా శంకరమ్మ, ఎంఈఓ నరసింహరాజు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ‘నేటి దినపత్రిక సూర్య’వార్తకు స్పందించిన అధికారులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మురడి పంచాయితీలో పారిశుద్యం అస్తవ్యస్తం అనే శీర్షికను నేటి దినపత్రిక సూర్యలో శుక్రవారం ప్రచురించడం జరిగింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై, మురిడీలో తాగునీటి ట్యాంకు చుట్టూ ఉన్న మురుగును తొలగించి అధికారులు స్పందించారు. దీంతో నేటి దినపత్రిక సూర్యకు గ్రామస్తులు కృతజ్ఞ అభివందనం తెలియజేశారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే
# నీరు, విద్యుత్ కట్ చేస్తాం
### - మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పరిశుభ్రత, అభివృద్ధి అనే నినాదంతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్చరికలు జారీ చేశారు. పట్టణంలో ఎక్కడే గాని ఇంటి పరిసర ప్రాంతాలు, దుకాణాల వద్ద ఆరుబయట చెత్త కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా అర్థం చేసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నీరు, విద్యుత్, కట్ చేస్తూ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మరోసారి చేతులు జోడించి అడుగుతున్నా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని అభివృద్ధి వైపు వెళ్దాం అన్నారు. మీరు మారతారా నన్ను ఊరు నుంచి తరిమేస్తారా అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మార్పు రావాలని దయచేసి ప్రజలు గమనించాలని కోరారు.

## పెన్నహోబిలం క్షేత్రంలో...
# కార్తీక జ్వాల దీపోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి



అర్చకులు మయూరం బాలాజీ చార్యులు సుప్రభాత సేవలో భాగంగా నరసింహస్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతా భిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## అధిక మోతాదులో
# యాంటిబయొటిక్స్ వాడకం తగ్గించాలి
### డియంహెఛ్ఓ డా.ఈ.బి.దేవి.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ నవజాత శిశు సంరక్షణ




వారోత్సవాలు సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సర్జికల్ విభాగంలోని సెమినార్ హాలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి గారి అధ్యక్షతన నవజాత శిశువులలో తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల వారోత్సవ అవగాహన ప్రారంభ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త పాల్ రవికుమార్, జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, ఆర్ఎంఓ లు డాక్టర్ పద్మజా, డాక్టర్ హేమలత, చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవజాత శిశువులలో సోకే వ్యాధుల పట్ల మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు సోకినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యులతో చికిత్సల చేయించాలని, చిన్నపిల్లలకు అత్యధిక మోతాదులో యాంటీ బయాటిక్స్ వాడకం నిరోధించాలని వాటి వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఇతరత్రా ఆరోగ్య పర ఇబ్బందులు కలుగుతావని అందుచేత క్వాలిఫైడ్ డాక్టర్స్ తోనే చికిత్సలు చేయించాలని, తక్కువ మోతాదులో యాంటీబయాటిక్స్ వాడాలని వక్తలు సూచించారు, ఈ నెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఈ వారం రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా నవజాత శిశువుల సంరక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల విభాగం సిబ్బంది, తల్లులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై
# పోరాటమే ఏపీయూడబ్ల్యూజే ధ్యేయం...
### - సత్యసాయి ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** నూతనంగా ఆవిర్భావమైన శ్రీసత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పని చేస్తుందని ఆ యూనియన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, ఐజేయు కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో బత్తలపల్లి మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు మదనాపు శ్రీనివాసులు అధ్యక్షతన ధర్మవరం డివిజన్ ఏపీయుడబ్ల్యూజే సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ఐజేయు సభ్యులు శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయనందరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, జిల్లా కోశాధికారి జీవి నారాయణ, జిల్లా నాయకులు రమేష్ ఉద్దండం చంద్రశేఖర్, రాము, ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆయా పత్రికలు, చానల్స్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలతో తమ విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పనిచేయడం జరుగుతోందన్నారు. వారికి కనీస అవసరాలైన ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణాలు, పిల్లల చదువులు, ఇతరత్రా సమస్యలపైన ఎలాంటి రాజీ లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ఇతర సమస్యలపైన ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు విషయంలోనూ, ఇతర సదుపాయాలు కల్పనలో రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. అనంతరం సమావేశం నిర్వహణకు సహకరించిన కళ్యాణమండపం అధినేత నెట్టెం రామకృష్ణను, జిల్లా కమిటి సభ్యులను, కొత్తగా ఎన్నుకోబడిన ధర్మవరం నియోజకవర్గ కమిటీ సభ్యులను బత్తలపల్లి మండల పాత్రికేయుల సంఘం అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్మవరం డివిజన్లోని దర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదుగుబ్బ, చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు తరలివచ్చారు.

## 18 సంవత్సరాల లోపు
# పిల్లలందరికీ స్క్రీనింగ్ పరీక్షలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా జిల్లాలోని పిల్లలందరికీ పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల వారిలో ఉన్న వ్యాధులు, వైకల్యాలను పూర్తిగా తల నుండి కాలి వరకు స్క్రీనింగ్ చేసి తొలి దశలోనే వ్యాధులను గుర్తించి సేవలందించడం లక్ష్యంగా స్క్రీనింగ్ పరీక్షలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబిదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈవిధానం ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించడం, అవసరమైన సంరక్షణ, చికిత్స, మద్దతు రెఫరల్ చికిత్సకు అనుసంధానించడం పై దృష్టి పెట్టడం జరుగుతుంది.
వీటిలో ముఖ్యంగా నాలుగు విభాగాలు ఉంటాయి..పుట్టుకతో వచ్చే లోపాలు, .వ్యాధులు, పోషకాహార, మరియు.అభివృద్ధి అలస్యం మొదలగు 44 రకాల తీవ్ర స్థాయిలో ఉన్న వ్యాధులను గుర్తించుట కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్మానా త్మకంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది గుర్తించిన పిల్లలందరికీ అతపరమయిన స్క్రీనింగ్, మెడికల్ మరియు శస్త్రచికిత్సల ద్వారా సహకారం అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సేవలు అనంతపురం జిల్లాలోని సుమారు 3.45506 మంది పిల్లలకు క్రమపద్ధతిలో స్క్రీనింగ్ చేయనున్నారు.ఉద్దేశించుకున్న మైక్రో యాక్షన్ ప్లాన్ ప్రకారం సంచార వైద్య బృందాల ద్వారా వైద్యాధికారి అంగన్వాడి పిల్లలకు శనివారం రోజు రోజుకి 30 మంది పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వ్యాధిగ్రస్తులకు అక్కడే చికిత్సలు అందిస్తారు. తీవ్ర అనారోగ్యం ఉన్నవారికి మరియు పుట్టుకతో లోపాలు గల పిల్లలకు తదుపరి చికిత్సలకు జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఓపి నంబర్ 99 నాకు రెఫరల్ విధానం ద్వారా పంపించి తగిన చికిత్సలు అందిస్తారు

**డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ -**

ఈ సెంటర్ముఖ్య ఉద్దేశం, గుర్తించిన పిల్లలకు అనగా అభివృద్ధి జాప్యాలు, వినికిడిలోపాలు, దృష్టిలోపాలు, నాడిసంబంధమైన చలన సమస్యలు, భాషాఅవరోధాలు, సావధానలోపం, అతిచురుకు, ఆటిసమ్, జ్ఞానపరమయిన ఆలస్యం సంబంధించిన అన్ని లోపాలకు చికిత్స అందిస్తుంది. పుట్టుకతో వచ్చు లోపాలు మొదలగు వాటికి రెఫరల్ సపోర్ట్ అందించడం జరుగుతుంది. ఇక్కడ చిన్నపిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్, డెంటిస్ట్, ఫిజియోథెరపిస్ట్, ఆడియాలజిస్ట్, సైకాలజిస్ట్, స్పెషల్ ఎడుకేటర్, ఆప్టోమెట్రిస్ట్, సోషల్ వర్కర్, స్టాఫ్ నర్సు, డెంటల్ టెక్నిషియన్ మొదలగు బృందం ఉంటుంది.
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ఏఎన్ఎం, స్క్రీనింగ్ చేసి పిల్లల వివరాలను ఈ హెల్త్ కార్డులలో పొందు పరిచి, గుర్తించిన పిల్లల వ్యాధుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుడుకి, తల్లిదండ్రులకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి నారాయణస్వామి, డిఇఐసి మేనేజర్ డి. రజిత పర్యవేక్షణలో ఫాలో అప్ చేయబడుతుంది ఈ కార్యక్రమంలో రిఫరల్ సర్వీసెస్ తీసుకుంటున్న పిల్లలందరినీ డి ఈఐసి సోషల్ వర్కర్ ద్వారా ఫాలోఅప్ చేస్తారు.

## యాంటీ డ్రగ్ అవేర్నెస్ “ ప్రోగ్రామ్స్ చేపట్టి విద్యార్థులు,
# ప్రజల్లో అవగాహన కల్పించండి
### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

**గడచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన వివిధ కార్యక్రమాలు, దాడులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు...**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలు, గ్రామాలలో యాంటి డ్రగ్స్ పై నిన్నటి నుండీ అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన ప్రభావం చూపుతాయని, వీటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. రోగనిరోధక వ్యవస్థ, జీర్ణ వ్యవస్థలు బాగా దెబ్బతిని చివరకు అకాల మరణాలకు కూడా కారణం అవుతాయని తెలియజేశారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్ , ఊపిరితిత్తుల పని తీరు మందగించి ప్రాణాపాయ స్థితికి తీసుకెళ్తాయని సూచించారు. రక్తనాళాలు కుంచించుకుపోవడం, రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడటం, జ్ఞాపకశక్తి క్షీణించడం, ఏకాగ్రత లోపించడం, పక్షవాతం రావడం, తదితర దుష్పరిణాలు తలెత్తి జీవితమే నాశనమయ్యే ప్రమాదముంటుందని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని తెలియజేశారు.

**ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు...**

హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై గడచిన 24 గంటలలో మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 449 కేసులు నమోదు చేశారు. రూ. 90,335/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 64 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు 08 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 32,060/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 93 మందిని తనిఖీలు చేసి ముగ్గరిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 151 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# జర్నలిస్టుల పై నోరు పారేసుకున్న వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**విధులు సక్రమంగా నిర్వహించ లేదని కథనం ప్రచురిస్తే కేసులు పెడతారా?**

**జర్నలిస్టులపై అసభ్య పదజాలం వాడిన నల్లచెరువు వార్డెన్ లక్ష్మీనారాయణ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నల్లచెరువు మండల పాత్రికేయులు**



**నల్లచెరువు, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల పై నోరు పారేసుకున్న నల్లచెరువు లోని బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ పై కఠిన చర్యలు తీసు కోవాలని శుక్రవారం జర్నలిస్టుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్లో నెల కొన్న సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వార్త ప్రచురించిన పాత్రికేయునిపై నల్లచెరువు పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అంతటితో ఆగని వార్డెన్ ఉద్యోగి అనే ఇంకిత జ్ఞానం లేకుండా రోడ్డు పైకి వచ్చి పాత్రికేయులపై అసభ్య పదజాలంతో ఊగిపోతూ మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. వార్త రాస్తే కేసు పెడతారా? భయాందోళనకు గురి చేసే విధంగా అక్రమ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. నల్లచెరువు వార్డెన్ పై ఉన్నత స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు వార్డెన్ లక్ష్మీనారాయణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఎస్ఐ శేఖర్ కు లిఖితపూర్వకంగా పాత్రికేయులు అందరూ కలిసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పత్రం అందజేసిన వారిలో మండల పాత్రి కేయులుఆంజనేయులు, సతీష్, నాగిరెడ్డి, రఘు, శ్రీనివాసులు, శివశంకర్, విజయ్, శీనా, లక్ష్మి పతిబాబు, హరినాథ్ రెడ్డి ఉన్నారు.

# చిత్రలేఖనంలో ప్రతిభను చాటుతున్న

**ఎల్ఆర్జి విద్యా సంస్థలలో చదువుతున్న దివ్యకు అభినందనల వెల్లువ**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని గత వారం రోజుల పాటు పట్టణంలో పలు పాఠశాలలో విద్యార్థులకు వివిధ కాంపిటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి ఫంక్షన్ హాల్ నందు, (చిల్డ్రన్స్ డే) బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం జిల్లా జడ్జి కంపెల్ల శైలజ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కాంపిటేషన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమెంటో సర్టిఫికెట్, లు అందజేశారు. ఇందులో భాగంగా ఎల్ ఆర్ జి విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న ఎం దివ్య కు డ్రాయింగ్ కాంపిటీషన్ లో ప్రతిభ కనబరిచిన సందర్భంగా జిల్లా జడ్జి కంపెల్ల శైలజ, రోటరీ క్లబ్ కమిటీ వారు మెమెంటో సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. గత సంవత్సరం కూడా బాలల దినోత్సవం పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ కాంపిటేషన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ దివ్య కు హిందూపురం జిల్లా జడ్జి కంపెల్ల శైలజ చేతుల మీదుగా మెమెంటో సర్టిఫికెట్ అవార్డును అందుకోవడం జరిగింది. విద్యార్థిని తల్లిదండ్రులు పాత్రికేయులు నాగరాజు లక్ష్మి మాట్లాడుతూ జిల్లా జడ్జి చేతుల మీదుగా మా కుమార్తె రెండవసారి బహుమతి అవార్డులు అందుకుని ఆశీస్సులు పొందడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఎల్ ఆర్ జి విద్యాలయాల అధినేత ఎల్ జి రామ్మూర్తి నాయుడు, చిత్రపటం దివ్య తన కళా పోషణతో ఎంతో అద్భుతంగా ఆర్ట్స్ వేసి కళాశాలకు విద్యార్థిని అందించింది. ఈ సందర్భంగా కళాశాల ఏవో, మరియు హెచ్ఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యతోపాటు తనకున్న కళాపోషణ ప్రతిభను చాటుకుంటూ ప్రజల మన్నలను పొందుతున్న దివ్యకి అభినందనలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలువురు విద్యార్థులు దివ్యను అభినందనలు తెలిపారు.



# రాయలసీమ అభివృద్ధిని విస్మరిస్తే ప్రజలు సహించరు

**- మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అమరావతి ప్రాంతాన్ని ఒక్కటే అభివృద్ధి చేస్తూ.... రాయలసీమ అభివృద్ధిని కూటమి ప్రభుత్వం విస్మరిసే ప్రజలు సహించరని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి విస్మరించారు. శుక్రవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్నతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల సమత్యుల అభివృద్ధి లేకపోవడంతో తెలంగాణ విడిపోయి తీవ్ర నష్టం జరిగిందన్నారు. 2014 లో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటులో నిపుణుల కమిటిలన్ని అమరావతి రాజదాని వద్దని చెప్పినా... అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడే రాజధాని ఏర్పాటు చేశారన్నారు. 2019లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలుపొందిన తరువాత మరలా అలాంటి నష్టం జరగకూడదని గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం కర్నూలులో న్యాయ రాజధానిగా ప్రకటించి రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు, న్యాయ యూనివర్శిటి, మానవ హక్కుల కమిషన్‌తో పాటు పలు రాష్ట్ర కార్యాలయాన్ని కర్నూలు జిల్లాలో ఏర్పాటుకు స్థలం కేటాయించి శంకు స్థాపనలు కూడా చేశారన్నారు. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధిని విస్మరించి... గతంలో కర్నూలులో కేటాయించిన రాష్ట్ర కార్యాలయాలన్ని అమరావతికి తరలించే ప్రయత్నిస్తున్నారని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుపై మండిపడ్డారు. చంద్రబాబు దృష్టి అంతా అద్భుత రాజధాని పేరుతో అమరావతి ప్రాంతాన్ని ఒక్కటే అభివృద్ధి చేస్తూ రాయలసీమ అభివృద్ధిని విస్మరిస్తున్నారని మండిపడ్డారు.



# సమావేశాన్ని బహిష్కరించిన టిడిపి కౌన్సిలర్లు..

**కోరం లేక వాయిదా పడిన కౌన్సిల్ సమావేశం...**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించ లేనప్పుడు సమావేశాలు ఎందుకని ప్రశ్నిస్తూ తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి ఆధ్వర్యంలో అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటు అయింది. సమావేశం ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సమావేశాలలో వార్డులలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ నేటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, అలాంటప్పుడు ఈ సమావేశాలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు పలువురు అధికారులు సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదంటూ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి వెళ్లిపోయారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు, తిరిగి వాటి గురించి చర్చించడం వృధా అని, సమస్యలు పరిష్కరించే వరకు సమావేశాలకు హాజరుకామంటూ నలుగురు టిడిపి కౌన్సిలర్లు సమావేశం బహిష్కరించి వెళ్లిపోయారు. మున్సిపల్ చైర్మన్ తో పాటు నలుగురు కౌన్సిలర్లు మాత్రమే సమావేశంలో ఉండగా కోరం లేకపోవడంతో అధికారులు సమావేశాన్ని వాయిదా వేశారు. సమావేశం అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలను అందరూ కలిసి జయప్రదం చేయాలని పేర్కొన్నారు. శాసనసభ సమావేశాలు జరిగే సమయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరపరాదని నిబంధనలు ఉండగా అధికారులు అవేమీ పట్టించుకోకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించడంపై పలువురు టిడిపి సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.




# వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్, హిందూపూర్ స్టేషన్ పరిధిలో గల బెంగుళూరు నుండి హైదరాబాద్ వెళ్లే రహదారిలో గల కొడికొండ చెక్ పోస్ట్ నందు ఎక్సైజ్ నేరల మీద హిందూపురం ఎక్సైజ్ సీఐ ఎన్ లక్ష్మి దుర్గయ్య తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీ ల నందు కానిస్టేబుల్ కానిస్టేబుల్స్, జవహర్, సుధాకరెడ్డి మరియు శివ కుమార్ తదితరులు పాల్గొనడమైనది.

# చరిత్రలో బిర్సా ముండా మైలురాయిగా నిలిచిపోయాడు

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా బిర్సా ముండా ప్రముఖ వ్యక్తిగా నిలిచారని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలు ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మోహన్రావు లు పాల్గొన్నారు.

# నేడు మహమ్మదాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం

**ట్రాన్స్‌కో ఏఈ చంద్రా నాయక్**



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మహమ్మదాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్ కో ఏఈ చంద్రా నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి సమీపంలో రైల్వే పనులతో పాటు, విద్యుత్ మెయింటెన్స్‌పనులు ఉండటం వల్ల మహమ్మదాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు , రైతులు గమనించి సహకరించాలని ఆయన రైతు లను కోరారు.

# అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండ పై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పెయింటర్ ప్రసాద్ సహకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 లో ఆలయంలో మొట్టమొదటి సారిగా కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా స్వామివారికి పెయింటర్ ప్రసాద్ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారని అందులో భాగంగా శుక్రవారం 13వ వార్షిక కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించి దర్శనం కోసం విచ్చేసిన అయ్యప్ప భక్తులకు తీర్థ,అన్నప్రసాదాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# ఏపియుడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**-నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఏపీయుడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ఐజేయు కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయనందరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, జిల్లా కోశాధికారి జీవి నారాయణ, జిల్లా నాయకులు రమేష్ ఉద్దండం చంద్రశేఖర్, రాము, ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మవరం డివిజన్ అధ్యక్షులుగా మోహన్( అనంత జనశక్తి. ధర్మవరం), గౌరవాధ్యక్షులు భాస్కరరెడ్డి( సాక్షి. ధర్మవరం), ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరి(నేటి దినపత్రిక సూర్య. బత్తలపల్లి), ఉపాధ్యక్షులుగా వీరనారప్ప(సాక్షి. తాడిమర్రి), వెంకటనాయుడు(ప్రజాభూమి. ముదిగుబ్బ), నరేష్ (ఆంధ్రజ్యోతి. రామగిరి), వెంకటేష్ చౌదరి(దిశ.ధర్మవరం), రామకృష్ణ(ఆంధ్ర పత్రిక. సీకేపల్లి), రాంప్రసాద్(ఆంధ్రజ్యోతి. ధర్మవరం), సహాయ కార్యదర్శులుగా మహానందరెడ్డి (వార్త. సీకేపల్లి) ఆదినారాయణ(ఆంధ్రప్రభ. తాడిమర్రి), గురుప్రసాద్(ధర్మవరం సమాచారం. ధర్మవరం), కప్పల హరికృష్ణ(ప్రజాశక్తి. బత్తలపల్లి) ఆదినారాయణ (ఆంధ్రప్రభ. ధర్మవరం), రమణ (సూర్య. ధర్మవరం), కార్యనిర్వాహక కార్యదర్శి గణేష్(ఎన్టీవీ. ధర్మవరం), ట్రెజరర్గా మహాదేవరెడ్డి (సాక్షి. కనగానపల్లి), కార్యవర్గసభ్యులుగా మదనాపు రాజశేఖర్(ఆర్టీవి బత్తలపల్లి), గోపాల్( ఆంధ్రరేఖ. ముదుగుబ్బ), వెంకటేష్(సూర్య.తాడిమర్రి), సుబ్బరాయుడు(వార్త, రామగిరి), వీరనారప్ప (వార్త కనగానపల్లి), శ్రావణ్కుమార్ ఆంధ్రజ్యోతి. ధర్మవరం). నాగేంద్ర హెచ్ఎంటీవీ, సీకేపల్లి), నాగరాజు (అనంత జనశక్తి ధర్మవరం), రమణ (నేషనలిస్ట్ హబ్, దర్మవరం), సాకే శ్రీనివాసులు (10 టీవీ, బత్తలపల్లి) తదితరులను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ తాము జిల్లా కమిటి ఆదేశాల మేరకు సంఘం అభివృద్ధికి జర్నలిస్టుల సమస్యలపై కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, సభ్యులను జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.

# అధికంగా చీనీ పండే గ్రామానికే అన్యాయం జరుగుతోంది

**-కునుకుంట్ల కుంటకు కచ్చితంగా నీరు తెస్తాం**

**-గ్రామస్థులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హామీ**

**-తాడిమర్రిలో ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం అందిస్తాం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** శ్రీసత్యసాయి జిల్లాలోనే అత్యధికంగా చీనీపంట పండించే తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి నీరు రాకపోవడం చాలా బాధాకరమని.. కచ్చితంగా ఈ గ్రామానికి నీరు తీసుకొస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు. కునుకుంట్లలోని దేశాయి సింగప్పకుంటకు నీరు రావడం లేదని గురువారం గ్రామస్తులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన శుక్రవారం సాయంత్రం కునుకుంట్లకు నీరు వచ్చే మార్గాలన్నింటినీ పరిశీలించారు. హెచ్చెల్సీ నుంచి గతంలో పులివెందుల బ్రాంచి కెనాల్ (పీబీసీ)కి నీరందేదని గ్రామస్థులు తెలిపారు. అయితే నార్పల మండలం తుంపర డీప్ కట్ వద్ద షెట్టర్లు వేయడంతో పాటు కంపలు అడ్డుగా వేసి నీరంతా మళ్లించారని వివరించారు. గత ఐదేళ్లలో కనీసం కొన్ని వారాలు కూడా మా ప్రాంతానికి నీరు రాలేదని వారు వాపోయారు. మొత్తం కాల్వ అంతటినీ పరిశీలించి.. శ్రీరామ్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీరామ్ పీబీసీ నుంచి కునుకుంట్ల దేశాయి సింగప్పకుంటకు నీరందించే పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఆరునెలల పాటు ఈ కాల్వ ద్వారా చిత్రావతికి నీరందేదని.. ఈ క్రమంలో గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి రైతులు పుష్కలంగా పంటలు పండించుకునే వారన్నారు. కానీ ఇప్పుడు షట్టర్లు వేయడం వలన వర్షాకాలం కూడా రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు పంటలకు అందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లాలో చీనీ పంట అత్యధికంగా పండే గ్రామంలో ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమన్నారు. కాల్వకు నీరు అందించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. ఇలా జరగడం సరైంది కాదన్నారు. అందుకే పైప్ లైన్ ద్వారా కునుకుంట్ల కుంటకు నీరందిస్తామని.. దీనిపై త్వరలోనే కలెక్టర్ ను కలిసి శాశ్వత పరిష్కారం జరిగేలా చూస్తామని శ్రీరామ్ హామీ ఇచ్చారు. మరోవైపు తాడిమర్రిలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన బాధితులు శ్రీరామ్ ను కలిశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని మరోసారి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వినతి పత్రం కూడా అందజేశారు. శ్రీరామ్ కచ్చితంగా మీకు పరిహారం వచ్చేలా చూస్తామని.. దీనిపై జిల్లా కలెక్టర్ ను కులుస్తానని హామీ ఇచ్చారు.

# మంచి చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- కరస్పాండెంట్ దోలా పెద్దిరెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థుల మంచి చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని కరస్పాండెంట్ దోలా పెద్దిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సత్య కృపా డిగ్రీ కళాశాల యందు ఫేర్వెల్ డే ను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దోలా పెద్ద రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని, విద్యను ఎవరు దొంగలించలేరని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు, ప్రభుత్వ ఉద్యోగము లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకొని చక్కటి విద్యను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా చదివినప్పుడే సార్థకత ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థులందరూ కూడా ఐక్యమత్యంతో ఉంటూ చదువు ఎడల మంచి ఆసక్తిని చూపించాలని తెలిపారు. అనంతరం కళాశాలలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు మెమొంటోలను వారు అందజేశారు. తదుపరి విద్యార్థుల ద్వారా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధ నేతల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం చెరువు వద్ద కంప చెట్లు తొలగింపు



**ధర్మవరం మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా ధర్మవరం చెరువు ప్రాంతంలోని శివాలయాన్ని సందర్శించే భక్తులకు సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది శుక్రవారం కీలక చర్యలు చేపట్టారు. చెరువు మొదటి మరువ నుండి శివాలయం వరకు ఉన్న కంప చెట్లను జెసిబిలను ఉపయోగించి తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ హరీష్ బాబు మాట్లాడుతూ, "కార్తీక మాసంలో శివాలయంలో భక్తుల సందర్శన ఎక్కువగా ఉంటుందని గమనించాం. అందువల్ల, వారికి ఎటువంటి ఆటంకం లేకుండా పుణ్యక్షేత్రం చేరుకోవడానికి వీలు కల్పించేందుకు జంగిల్ క్లియరెన్స్ ద్వారా కంప చెట్లు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్గా డివి ఆంజనేయులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల తెలుగు దేశ ప్రభుత్వం వాల్మీకుల అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లుగా ఎన్నుకోవడం అందులో భాగంగా సోమందేపల్లి మండల నాగిని చెరువు గ్రామానికి చెందిన వాల్మీకి డివి ఆంజనేయులు గతంలో మండల కన్వీనర్ గా సింగల్ విండో అధ్యక్షులుగా తదితర పదవులను అవరోధించి పార్టీకి ఎన్నో సేవలు అందించారని, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ తమ ఎన్నికకు ఎంతో కృషి చేశారని వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ నియమించబడిన డివి ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు నారా చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబు కి, కూటమి నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు మేజర్ న్యూస్ ద్వారా తెలియజేసుకున్నారు.

## కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణ పరిధిలోని 1వ వార్డులో బూత్ నెంబరు 233 నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఆర్థిక, వెనుకబడినవర్గాల మరియు చేనేత, జౌళి శాఖా మంత్రివర్యులు యస్ సవితమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బిసి సెల్ ప్రధానకార్యదర్శి గిరిధర్ గౌడ్, తెలుగు యువత మండల అధ్యక్షులు 233బూత్ ఇంచార్జి బొబ్బిలి రామమోహన్, సీనియర్ నాయకుడు మునిస్వామి, శివయ్య, ఐటీడీపి శ్రీశైలం శ్రీనివాసులు, చైతన్య, వాల్మీకి సోము, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన స్కూల్ కమిటీ చైర్మన్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ బూదిలి హైస్కూల్లో శుక్రవారం స్కూల్ కమిటీ చైర్మన్ మారెప్ప మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యా హ్న భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేసిన వారిలో హెడ్మాస్టర్ వెంకటేశులు, టీచర్ షబ్బీర్, టీచర్ చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర, ఈడిగ రవి, బ్రహ్మచారి, చంద్ర మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అధికారి నాగరాజు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం అంటే దేవాలయంతో సమానం అని గ్రంథాలు భద్రపరిచే స్థానాన్ని గ్రంథాలయం అని తెలిపారు. ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని సమకూర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లతో మారనున్న గ్రామాల రూపు రేఖలు



**పరిగి మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామానికి సైతం మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నది ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం.అందుకోసం కోట్లాది రూపాయలతో కొత్త రోడ్ల నిర్మాణం పాతరోడ్లను పునరుద్ధరిస్తున్నది. అలాగే అన్ని గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి చర్యలను ముమ్మరం చేసింది పరిగి మండలంలోని గొరవనహళ్లి గ్రామంలో శుక్రవారం 110మీటర్లు సీసీ రోడ్డు పనులను 6లక్షలు మంజూరు చేసారని తెలుగుదేశం పార్టీ పరిగి మండలం ప్రధాన కార్యదర్శి కాపుసెట్ల సంజీవరాయప్ప సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాపు సెట్ల సంజీవరాయప్ప మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రి సవిత సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వాతప్ప దేవరాజు పులసంజీవ అరుణ అంజి మల్లికార్జునా శేఖర్ సంగప్ప గంగప్ప డి అంజి పవన్ తిపన్న శ్రీరాములు సతీష్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిందూపురం పట్టణంలో పలుచోట్ల విద్యుత్ అంతరాయం

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని 33 కె వి మరియు 11 కె వి లైన్ల అత్యవసర మరమ్మత్తుల కారణంగా ఇండోర్ , సుగుర్ విద్యుత్ ఉప కేంద్రం పరిది లోని పాండురంగ నగర్, కంసలపేట, మైన్ బజర్, అంబేద్కర్ నగర్, కోట, రైల్వే స్టేషన్ రోడ్డు, బాలాజీ సర్కిల్,ముక్కిడిపేట, నేతాజీ నగర్, డి. ఎల్. రోడ్డు, వి. డి.రోడ్డు, అంబేద్కర్ సర్కిల్, కె.ఎల్ రోడ్డు, రహమత్ పురం, సీ.పి.ఐ. కాలనీ, నట్ బజార్, ఆజాద్ నగర్, సత్య నారాయణ పేట, ఏం. ఎఫ్.రోడ్డు, బోయ పేట, తిప్పుఖాన్ స్ట్రీట్, నింకంపల్లి రోడ్డు, బాపూజీ నగర్, గాంధీ నగర్, హస్నాబాద్, పరిగి రోడ్డు, నందు 16.11.2024 వ తేదీన శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉండును కావున వినియోగదారులందరు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## విస్తృతంగా తెలు గుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత బత్తలపల్లి, చారుపల్లి, రెడ్డి వారిపల్లి గ్రామాలలో తెదేపా సభ్యత నమో దు కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తు న్నారు. జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు, మాజీ సర్పంచ్ గడ్డం రమణారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రెడ్డి వారిపల్లిలో డీలర్ గోపాల్, నాగమణిమ్మ, మంజునాథరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రమాద బీమా ఇతర సౌక ర్యాలు కలుగుతా యని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసు కోవాలని నాయకులు కోరారు

# సుగూరు ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి రూ.2,లక్షల7వేలు విరాళం



**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలోని ప్రఖ్యాతిగాంచిన సూగూరు అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న 43 అడుగుల ఎత్తు ఏకశిలా ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్ రూ.207000.(రెండు లక్షల ఏడు వేల రూపాయలు) ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వై సీ చంద్రశేఖర్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విశాల హృదయంతో స్వామి వారి సేవకు భారీ విరాళం అందించిన అనిల్ కుమార్ కు, ఆయన కుటుంబానికి శ్రీవారి కృపా కటాక్షం ఉండాలన కోరుకుంటూ ,ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ దైవకార్యానికి తామెప్పుడు ముందుంటామని మునుముందు జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాల్లో తాము ఎప్పుడు ముందుండి పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు, అదేవిధంగా విద్య, వైద్య పరంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్, కార్తీక్, రాము,రమేష్ బాబు, కిషోర్ పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా నీలకంఠాపురం దేవస్థానంలో సత్యనారాయణ వ్రతం



**మడకశిర మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా నీలకంఠాపురం దేవస్థానంలో ప్రత్యేక పూజ మరియు సత్యనారాయణ వ్రతం దేవాలయ ప్రధాన అర్చకులచే ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగినది.ఈ సత్యనారాయణ వ్రత పూజలో పాల్గొన్న మాజీ మంత్రి నీలకంఠాపురం శ్రీ.ఎన్. రఘువీరారెడ్డి.మరియు కుటుంబ సభ్యులు.భక్తాదులు తదితరులు.

# ఉజ్జినప్ప రామప్ప దేవాలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**మడకశిర మేజర్ న్యూస్:**మండల పరిధిలో గల భీమారాయణపల్లి గ్రామంలో శుక్రవారం రోజు కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా, విశేష పూజ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆలయంలో కార్తీక శోభ సంతరించుకుంది. ఇందులో భాగంగా ఉజ్జినప్ప రామప్పలకు దేవాలయ అర్చకులు ప్రత్యేక అలంకరణతో స్వామివారిని అలంకరించబడినది.దేవాలయానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి అలంకరణలు ఆకట్టుకున్నాయి.తొలుత పూజ,దీపాలతో దీపారాధన,ఆకాశ దీపం,మహా మంగళారతి తీర్థ ప్రసాద వినియోగం అనంతరం.భక్తులకు అన్న ప్రసాదం.అందించడం జరిగినది.ఈ కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజ సందర్భంగా గ్రామంలోని మహిళలు దీపాలు వెలిగించి తమ మొక్కులు.తీర్చుకోవడం జరిగింది.కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తాదులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయం మొత్తం సందడిగా మారింది.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

**కదిరి, మేజర్ న్యూస్:** 14 సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శుల పదోన్నతుల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని, జీవో నెంబర్ 84 సవరణ చేసి పంచాయతీ కార్యదర్శులు పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ కమిషనర్లకు జిల్లా పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తాము పదోన్నతులు నోచుకోకుండా విధులు కొనసాగిస్తున్నామని తమను ముఖ్యమంత్రి గుర్తించి పదోన్నతులు కల్పించేలా చర్యలు చేపట్టడం హర్షనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యదర్శుల అధ్య క్షులు రామమోహన్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, గౌరవ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కోశాధికారి జైపాల్ రెడ్డి కార్య దర్శులు ఉన్నారు.

# కుటుంబ సర్వే నిర్వహించిన గ్రామ సచివాలయ సిబ్బంది



**మడకశిర మేజర్ న్యూస్:** ప్రభుత్వం కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించి సర్వే చేయించాలని నిర్ణయం తీసుకుంది అందులో భాగంగా మండల పరిధిలో గల కొడిగేపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సర్వే నిర్వహించడం జరిగింది ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది వి ఎస్ ఏ కవితమ్మ,వెటర్నరీ రాజేష్,అసిస్టెంట్ ఇంజనీర్ జయంత్,సెక్రటరీ బ్రహ్మయ్య, సర్వే నిర్వహించారు.

# కదిరి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా కేఎస్ షానవాజ్ నియామకం



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా కె ఎస్ షానవాజ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఉత్తరములు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. సందర్భం గా కె ఎస్ షానవాజ్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# శ్రీ బాలాజీ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని శ్రీ బాలాజి డిగ్రీ కళాశాల, పైప్ లైన్ రోడ్డులో శనివారం ఉదయం 9గంటల నుంచి హిందూపురం పట్టణంలోని శ్రీ బాలాజి డిగ్రీ కళాశాల వారి సౌజన్యంతో మరియు ఏజిపి హెచ్ ఆర్ బెంగళూరు వారి సహకారంతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు శ్రీ బాలాజి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ వీరభద్రప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలు ఫ్లిప్కార్ట్, అమెజాన్, టాటా మోటార్స్, యెన్ఫీల్డ్, టీవీఎస్ మరియు వేర్ హౌస్ కంపెనీలు (బెంగళూరు), ఆక్సిస్ బ్యాంక్ (హైదరాబాద్), ప్రముఖ ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని హాజారు కావాలని కోరారు. నిరుద్యోగులు ఈ సదావకాశాన్ని సజ్జనం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి ఇన్చార్జ్ గా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి నియామకం



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇన్చార్జిగా నియమించినందుకు షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ హోదా రావడానికి సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# లేపాక్షి ఆలయంలో కార్తీక పూజలు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కార్తీక మాసం పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు, పర్యాటకులు విశేషంగా పూజలు చేశారు. అభిషేకార్చనలు, తీర్థ ప్రసాద వినియోగాలు, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# ఆదివాసి ఆరాధ్య దైవం బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ఆదివాసి ఆరాధ్య దైవమైన బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని భీమ్లా నాయక్ తండాలో ఆదివాసులతో కలిపి మండల అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసులను సమావేశపరిచి ఆదివాసులకు బిర్సా ముండా చేసిన సేవలు, భూ పోరాటాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో రెడ్డప్ప మాట్లాడుతూ బిర్సాముండా 1875 నవంబర్ 15న ఆదివాసుల దంపతులకు జన్మించారు. పట్టమని పాతికేళ్లకే ఆదివాసి భూములు పై బ్రిటిష్ పాలకులు అధిక పన్నులు వసూలు చేసే వారిపై తిరగబడి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాజశేఖర్, డాక్టర్ ధర్మరాజు, ఓబులేసు, ఐసీడీఎస్ సూపర్వైజర్ జయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ముసల్ రెడ్డి, సర్పంచులు రామచంద్రారెడ్డి, మునే నాయక్, గిరిజన నాయకులు రమణా నాయక్, అధికారులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాత బత్తలపల్లి లో రెవెన్యూ గ్రామ సభ...



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు గ్రామ సభలో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించు కోవాలని తహసీల్దార్ రంగనాయకులు సూచించారు. మండలంలో పాత బత్తలపల్లి లో శుక్రవారం తాహసిల్దార్ రంగనాయకులు ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో భూ సమస్యలకు పరిష్కారం కోసం 7 వినతులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల రైతులు సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**





**అనంతపురము మేజర్ న్యూస్ :** మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ పక్కాగా చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా ప్రతి పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఎక్కువ సంఖ్యలో నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ నందు తల్లితండ్రులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేయాలన్నారు. తల్లితండ్రులు కూడా పిల్లలను నిరంతరం గమనిస్తూ ఉండాలని, వారిని సరైన మార్గంలో వెళ్లేందుకు సహకరించాలన్నారు. పిల్లలకు పుస్తక పఠనం, యోగ, క్రీడలు, తదితర అంశాలపై మక్కువ పెంచే విధంగా తల్లితండ్రులు దోహదపడాలన్నారు. సీసీ కెమెరాలకు సంబంధించి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చూడాలని, వాటిని ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. మహిళా పోలీసులు, ఎన్జీవోలను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసే విధంగా చూడాలన్నారు. విద్యాశాఖకు సంబంధించిన డిడి సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, కేజీ బీవీలు, తదితర ప్రదేశాలలో ఇంకనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆయా ప్రదేశాలకు సంబంధించిన జాబితాను జిల్లా ఎస్పీ ఇచ్చారని ఇంకనూ ఏర్పాటు చేయని ప్రదేశాలలో జనరల్ ఫండ్స్ ద్వారా నిధులను ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. గత నెలలో ఐదు కేసులకు సంబంధించి ముగ్గురిని నిందితులను అదుపులో తీసుకోవడం జరిగిందని, మరొక కేసులో 20 మందికి గుర్తించామని, దానిలో 11 మందికి రిమాండ్ తరలించామని, మిగతా 9 మంది విద్యార్థులు రెండు కాలేజీలకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో వసంత బాబు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డివి ఈవో వెంకటరమణ నాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డీఈవో, డిటిడబ్ల్యుఓ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

## కాలభైరవ స్వామి

# ఆలయంలో కార్తీక పూజలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిద్ధరాంపురం గ్రామము లో కొలువైన పురాతన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నాభిషేకం, కోటి పదిఏడు లక్షల దీపారాధనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగావిచ్చేసిన టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు అనిల్ చౌదరి ఘనస్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పూజాకార్యక్రమంలో పాల్గొని ,దీపారాధ నోత్సవంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ తిప్పలూరి జయరామిరెడ్డి స్వామి వారి కాపులు తిప్పలూరి కుటుం బసభ్యులు, మరియు పెద్దయేతున్న భక్తధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెల్త్ అసిస్టెంట్లకు న్యాయం చేయండి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరిన ఏపీఎన్జీవో నాయకులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ ఫిమేల్ లకు న్యాయం చేయాలని ఏపీ ఎన్జీవో నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురము జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎం పి హెచ్ ఎ ( ఫిమేల్) లకు రీ డిప్లాయ్ మెంట్ పేరుతో గత 2 సంవత్సరాల క్రితం దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్థానాలకు వేసిన విషయాన్ని డిఎం %ౚ% ఎచ్ఓ ఈ.బి.దేవి మేడం దృష్టికి తీసుకొని పోయి హెల్త్ కమిషనర్ మౌఖిక ఆదేశాల ప్రకారం గుంటూరు జిల్లా లో జరిగిన విదంగా మన జిల్లా లోకూడా ఎం పి హెచ్ ఎ ఫిమేల్ లకు కూడా రీ డిప్లాయ్ మెంట్ రద్దు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. దీంతో ఆమె స్పందించి కమిషనర్ తో సంప్రదించి కత్చితంగా వారికి న్యాయం చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏపీ ఎన్జిజిఓ జిల్లా కార్యదర్శి డి.చంద్రమోహన్ , జిల్లా వుమెన్ వింగ్ చైర్మన్ ఎస్.జమీలా బేగం , జిల్లా ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసులు , సిటీ కార్యదర్శి పి.శ్రీధర్ బాబు , ఎంపీ ఎచ్ఈఓ %ౚ% సిఎచ్ఓ జిల్లా అధ్యక్షులు కె . లక్ష్మన్న ఎం పి హెచ్ ఎం ఫిమేల్ తదితరులు పాల్గొన్నారు.



# పూడికతీతపై ప్రత్యేక దృష్టి సారించండి

**నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలోని కాలువలలో పూడికతీత పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ కాలువల్లో ఎప్పటికప్పుడు పూడికతీత చేపట్టకపోవడం వల్ల నిన్న కురిసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో నివాసాలలోకి నీరు చేరిందని భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదే విధంగా కాలువలలో వ్యర్థాలు తొలగించాలని ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలలో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్,ఎంహెచ్ఓ విష్ణు మూర్తి,వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపద పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పశు సంరక్షణ, వాటి గణాంకాలు నిష్పక్షపాతంగా తయారు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి శుభదాసు పేర్కొన్నారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి, సెమినార్, నిర్వహించారు. మేకలు గొర్రెలు పెంపకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి శుభ దాస్, డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ గిరిజమ్మ, పెంచలయ్య, నాగరాజు, చంద్రశేఖర, రామచంద్ర,పాల్గొని ప్రసంగించారు. పశు సంవర్ధక శాఖ ఏడి శుభదాసు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకం దారులకు మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, తుఫానులు అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని, పశు వైద్యశాలలను పరిశుభ్రంగా ఉంచడమే కాక అన్ని సమయాల్లో పశు వైద్యులు గ్రామీణులకు అందుబాటులో ఉండాలని, సూచించారు. అనంతరం జిల్లాలో పశు గణన చేయు విధానం గురించి వారికి అవగాహన కల్పించారు. వ్యాధి సోకిన పశువులకు తక్షణం చికిత్సలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతుల సమస్యలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు ,డాక్టర్లు పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ సద్వినియోగం చేసుకోండి

**-ఏపీఎంఐపీ పిడి సుదర్శన్**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతన్నలు వినియోగించుకోవాలని ఏపీఎంఐపీ పిడి సుదర్శన్ అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో భారతి ఆధ్వర్యంలో శుక్రవారం ఏపీ ఎంఐపిపై రైతు సేవా సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అథితిగా పిడి సుదర్శన్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న బిందు సేద్యం పరికరాలు సద్వినియోగం చేసుకోవాలని, రైతు సేవా కేంద్రం కు వెళ్లి సిబ్బంది దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నియమ నిబంధనలు మేరకు రైతన్నలకి 5 ఎకరాలు వరకు 90 శాతం. 5 పైన 70 శాతం, స్ప్రింకర్ లకు 5 ఎకరాలు గల రైతన్నలకు 55 శాతం, ఆపై ఉన్న వారికి 45 శాతం సబ్సిడీ తో ప్రభుత్వం నుంచి అందిం చబడుతుందన్నారు. రైతన్నలు అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని, రైతు సేవా కేంద్రం లో సిబ్బంది అందుబాటులో ఉండి రాష్ట్ర ప్రభుత్వం బిందు సేద్యం కై అందిస్తున్న సేవలు వివరించండి సూచించారు. ఇందులో రైతుల వాటా చెల్లించి సబ్సిడీతో కూడిన పరికరాలను పొందాలని తెలిపారు. హెచ్ ఓ లావణ్య. సిబ్బంది అను సూయ, రాధ, అఫియా, షాజాద్, భాస్కర్, నవీన్, మణి, జహీర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్
# బేకరీ గంగాధర్‌కు ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన కోడూరు బేకరీ గంగాధర్ కు ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఇందిరా పార్క్ నందు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళితుల సమస్యలపై సుదీర్ఘ ఉద్యమాలు, పోరాటాలు చేసి అంచలంచెలుగా ఎదిగి అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా సేవలందించారని అన్నారు. అలాగే రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం ఆయనను గుర్తించి రాష్ట్ర మాదిగ డైరెక్టర్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు సతీష్ కుమార్, నాయకులు ఆంజనేయులు, నాగార్జున, ఆనంద్, నరసింహులు, లేపాక్షి నర్సింహులు, పూలమతి నారాయణప్ప, ఆర్టీసీ బాబయ్య తదితరులు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన బేకరీ గంగాధర కు అభినందనలు తెలియజేస్తూ పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు.

# గర్భిణుల ఆకలి తీర్చడం పూర్వజన్మ సుకృతం

**- ఆలయ కమిటీ చైర్మన్**



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం మండల పరిధిలో ఉన్న ఆయా గ్రామాలకు చెందిన గర్భిణి స్త్రీలు పరీక్షల నిమిత్తం వచ్చేవారు. ఉదయం భోంచేసి వస్తే సాయంత్రం వరకు భోజనం లేని పరిస్థితిలో పస్తులు ఉండేవారు. ఈ విషయాన్ని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానంద స్వామి దృష్టి కి తీసుకువెళ్లగా, వెంటనే ఆయన స్పందించి తన తల్లి జ్ఞాపకార్థంగా రమామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 65 మంది మహిళలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది గర్భిణీ, మహిళలు, రమానంద, మిత్రమండలి పాల్గొన్నారు.

## కూడేరు సంగమేశ్వర
# దేవాలయంలో ఆకాశ దీపోత్సవం

**-కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆకాశ దీపం వెలిగించిన ఆలయ ఈవో రమేష్ బాబు**
**-కార్తీక దీపాలతో వెలుగులు చిమ్మిన ఆలయ ప్రాంగణం**



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రం లోని సంగమ్మ సంగమేశ్వర ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆకాశ దీపోత్సవాన్ని వెలిగించిన ఆలయ ఈఓ రమేష్ బాబ్బు దక్షిణ భారతదేశంలో ప్రసి ద్ధిగాంచిన కూడేరు సంగమే శ్వర దేవాలయంలో పార్వ తి పరమేశ్వరులు ఒకే పాని పట్టుపై లింగ రూపంలో దర్శనం ఇచ్చారు. స్వామివారిని దర్శించడానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీపాలు వెలిగించడంతో వెలుగులు చిమ్ముతూ ఉన్నాయి. ఆలయం ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. ఉదయం నుంచి దేవాలయంలో కేదార్నాథ నోములు, వ్రతాలు జరిగాయి. శివపార్వతులను దర్శించుకొని భక్తులు పునీతులయ్యారు.

# మధ్యంతర భృతిని ప్రకటించాలి

**-రాష్ట్ర ఫోర్టో చైర్మన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి డిమాండ్**
**-జిల్లా ఫోర్టో చైర్మన్ గా శ్రీనివాసులు**





**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** అనంతపురం ఉపాధ్యాయ భవన్ లో శు క్రవారం నిర్వహించిన జిల్లా ఫోర్టో సమావేశంలో రాష్ట్ర ఫోర్టో చైర్మెన్ కరణం హరికృష్ణ, రాష్ట్ర గౌరవ సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి లు మాట్లాడుతూ మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పి.ఆర్.సి కమిషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. కరవు భత్యం బకాయిలు, గత పిఆర్సీ బకాయిల చెల్లింపులు త్వరితగతిన చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు మేనేజ్మెంట్ వారి పదోన్నతులకు చర్యలు చేపట్టాలని కోరారు. ఏ.పి.జి.ఎల్.ఐ, పి.ఎఫ్ లోన్లు, ఆర్జిత సెలవుల మంజూరుకు త్వరితగతిన పరిష్కారానికి చొరవ చూపాలని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా ఫోర్టో సెక్రటరీ జనరల్ గాలి వెంకటనారాయణ రెడ్డి, ఫోర్టో నాయకులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, పి.వి. శ్రీనివాసులు, నరసింహారెడ్డి, ప్రభాకర్, కేశవమూర్తి, గోపాల్ రెడ్డి, క్రిష్టప్ప,శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్.ఎల్.టి. ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గాండ్లపర్తి శివానందరెడ్డిని ఫోర్టో ఘనంగా సన్మానించింది.

జిల్లా ఫోర్టో చైర్మన్ గా ఏ.పి. ఎస్.ఎ.పి.ఇ.ఎ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి. శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులుగా ఎం. లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## కొనసాగుతున్న
# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 22వ వార్డు నింకంపల్లిలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జెవి అనిల్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు అమర్, రాష్ట్ర మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ డైమండ్ బాబా, ఇన్చార్జ ఫాజిల్, సెల్ఫ్ సెక్రటరీ జబి, టిడిపి కార్యకర్తలు పి శీన, లోకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అపార్ కోసం పాఠశాలల్లో ఆధార్ సెంటర్‌లు నిర్వహించాలి..

**-ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** విద్యార్థులకు ఆటోమేటెడ్ పెర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ( అపార్ ) నమోదులో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రుల సమస్యలను తీర్చడం కోసం అవసరం మేరకు ఆధార్ సెంటర్ లను కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ నూతన విద్యావిధానం -2020 లో భాగంగా దేశం లోని విద్యార్థులందరికీ ఒకటే స్టూడెంట్ కార్డు ఉండాలనే ఉద్దేశ్యం తో కేంద్ర ప్రభుత్వం ఆటోమేటెడ్ పెర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ( అపార్ ) ను అమలు చేసిందని, అపార్ నమోదు కోసం విద్యార్థి పాఠశాల రికార్డులు, యు - డైస్, ఆధార్ లోని వివరాలు అన్ని కూడా ఒకే విధంగా ఉండాలని అన్నారు. కానీ విద్యార్థి పాఠశాల రికార్డ్, యు - డైస్ లో వివరాలు ఒకటే ఉన్నప్పటికీ ఆధార్ లోని వివరాలు మరొక విధంగా ఉండడం వల్ల అపార్ నమోదు చేయలేక ఉపాధ్యాయులు అనేక రకాలు గా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామ స్థాయిలో తగినన్ని ఆధార్ సెంటర్ లు లేనందున విద్యార్థుల తల్లితండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలా పాఠశాలల్లో 60 శాతం మంది విద్యార్థుల ఆధార్లలో వివరాలు సరిగ్గా లేవన్నారు . ఈ సమస్య ను పరిష్కరించాలంటే ప్రతి పాఠశాలలో ఆధార్ సెంటర్ ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ని కోరామన్నారు . కలెక్టర్ స్పందిస్తూ వీలయినంత త్వరగా పాఠశాలల్లో ఆధార్ సెంటర్ లను నిర్వహించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని విజయ్ భాస్కర్ తెలిపారు.



## వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌కు జనసేన నాయకుల శుభాకాంక్షలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులు కావడం శుభపరిణామం జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ లాల్ స్వామి రాయల్ అన్నారు. శుక్రవారం నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో వారు స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈశ్వరయ్య ఇలాంటి పదవులు మరిన్ని అలంకరించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో విజయ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రి లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు-పుస్తకప్రదర్శన



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా రెండో రోజును పురస్కరించుకొని ఈ రోజు 15-11-2024న తాడిమర్రి శాఖ గ్రంథాల యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కె. జి. బి. వి. పాఠ శాల ప్రిన్సిపాల్ శ్రీమతి వాణిశ్రీ గారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఇక్కడ ప్రదర్శించిన పుస్తకములలో ప్రతి ఒక్క పుస్తకము విలువైనదే అని, ప్రతి పుస్తకములో మనము ఎంతో కొంత జ్ఞానాన్ని గాడించాచ్చు అని తెలియజేసారు. అనంతరం గ్రంథాలయంధికారి శ్రీ డి. శీనా నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయం నందు లభ్యమయ్యే అపార పుస్తక సంపద గురించి పాఠకులకు తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిఒక్కరు గ్రంథాలయం లో అందుబాటులో ఉన్న పుస్తకాలు చదివి అన్ని అంశాల పై అవగాహన పెంచుకోవాలని తెలియజేసారు. అలాగే గ్రంథాలయము నందు నిర్వహించే ఈ వారోత్సవాలకు విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రంలో కె. జి. బి. వి. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్లుమరి గ్రామంలో ప్రజలకు అందుబాటులో లేని సచివాలయ ఉద్యోగులు

**మడకశిర మేజర్ న్యూస్:** ప్రజలకు సేవలందించాల్సిన సచివాలయ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.తగిన సమయానికి విధులకు ఉద్యోగులు హాజరు కాకపోవడంతో సచివాలయానికి పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.మండల పరిధిలో గల కళ్ళుమరి గ్రామంలో ఉన్న సచివాలయంలో శుక్రవారం రోజు ఉద్యోగులు విధులలో లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.ప్రజలు పలు రకాల పనులపై సచివాలయానికి వస్తున్నప్పటికీ సచివాలయ ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో చాలా సమయం అక్కడే ఎదురు చూసి వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. ప్రజలకు నిరంతర సేవలు అందించాల్సిన ఉద్యోగులు.సమయానికి విధులకు రాక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు. చర్చించుకుంటున్నారు ఈ నిర్లక్ష్య ధోరణిపై సంబంధిత పై అధికారులు స్పందించి ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలని స్థానిక గ్రామ ప్రజలు అధికారులను కోరారు.



## కార్తీక పౌర్ణమి రోజున కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఉదయాన్నే సన్నిహితులతో కలిసి అమ్మవారి దర్శనం

### ఆలయ మర్యాదాలతో ఎమ్మెల్యే దగ్గుపాటికి స్వాగతం

### రాష్ట్రానికి మంచి జరగాలని ప్రత్యేక పూజలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విజయవాడలోని కనక దుర్గమ్మ అమ్మవారిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలసి శుక్రవారం ఉదయాన్నే ఆలయానికి వెళ్లారు. పండితులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని.. ఆలయ ఆవరణంలో అక్కడే కాసేపు గడిపారు. అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటిని ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం



దుర్గమ్మను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి అంతా మంచి జరగాలని పూజలు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం అన్ని విధాలుగా ముందంజలో ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

## నేడు ప్రభుత్వ ఎన్ ఎస్ పి ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థినులకు నేడు స్వాగతోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. యం.ప్రగతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళలపై అత్యాచారాలు మొదలైన అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థినులకు అవగాహన కల్పిస్తారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. గత సంవత్సరం ప్రథమ స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు స్వర్ణ పతకాల బహూకరణ, వివిధ రకాలైన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం, అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని వివరించారు.

## విస్తృతంగా తెలు గుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత బత్తలపల్లి, చారుపల్లి, రెడ్డి వారిపల్లి గ్రామాలలో తెదేపా సభ్యత నమో దు కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తు న్నారు. జోనల్ కోఆర్డినేటర్ ఎల్ఐసి నరసింహులు, మాజీ సర్పంచ్ గడ్డం రమణారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రెడ్డి వారిపల్లిలో డీలర్ గోపాల్, నాగమణిమ్మ, మంజునాథరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రమాద బీమా ఇతర సౌక ర్యాలు కలుగుతా యని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసు కోవాలని నాయకులు కోరారు

## ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ కమిటీలో తాడిమర్రి మండలానికి ప్రాధాన్యత



**తాడిమర్రి మేజర్ న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం డివిజన్ కమిటీలో కార్యవర్గ సభ్యులుగా బీసీ వెంకటేష్ తాడిమర్రి నవంబర్ 15 (ఆంధ్రప్రభ) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (A P U W J) ధర్మవరం డివిజన్ కమిటీలో తాడిమర్రి మండలానికి అధిక ప్రాధాన్యత కల్పించారు.శుక్రవారం బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో సత్యసాయి జిల్లా ఏపీయూడబ్ల్యూజే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజేసత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఐజేయు కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయుడు జయనందన్ రెడ్డి జిల్లా నాయకులు ఉద్దండం చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ధర్మవరండివిజన్ కమిటీని ఏకగ్రీవంగాఎంపిక చేశారు. ఈ కమిటీలో తాడిమర్రి మండలానికి చెందిన ముగ్గురు పాత్రికేయులకు అవకాశం కల్పించారు.ధర్మవరం డివిజన్ ఉపాధ్యక్షులుగా సి. వీరనారప్ప(సాక్షి) సహాయ కార్యదర్శిగా ఎం ఆదినారాయణ(ఆంధ్రప్రభ) కార్యవర్గ సభ్యులుగా బండారువెంకటేష్(సూర్య)లకు అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై గౌరవం నమ్మకంతో సత్యసాయి జిల్లా ధర్మవరం డివిజన్ కమిటీలో చోటు కల్పించినందుకు జిల్లా కమిటీ మరియు డివిజన్ కమిటీసభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .తమకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా కమిటీ మరియు ధర్మవరం డివిజన్ కమిటీ సహాయ సహకారాలతో పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తాడిమర్రి మండల పాత్రికేయులు వి నాగరాజయ్య, రామకృష్ణ ఓబులపతి ,అనంతా , బాస్కర్ , ముజబేర్ అభినందనలు తెలిపారు .



## కాటి కోటేశ్వర క్షేత్రంలో పున్నమి వెలుగులు

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** కాటి కోటేశ్వర మహా క్షేత్రం కార్తీక మాసోత్సవాల సందడితో అలరారుతుంది శుక్రవారం భక్తులు పోటెత్తారు ఆలయ ప్రాంగణంలోని పలు ప్రదేశాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు భక్తులతో ఆలయ ప్రాంగణమంతా నిండిపోయాయి ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపానికి పూజారులు శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు ఆకాశ దీపాన్ని ధ్వజస్తంభంపై ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ఆ పరమశివుని ఓం నమశ్శివా య ఓం నమశ్శివాయ అంటూ ప్రార్థనలు చేశారు.

## ప్రత్యేక అలంకరణతో వడిసలమ్మ అమ్మవారు.

### - కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులకు దర్శనం.



**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ దేవాల యాల్లో కార్తీక పౌర్ణమి పురస్కరిం చుకుని శు క్రవారం దేవాలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. స్థానిక పట్టణం అమరాపురం బస్టాండ్ లో వెలసిన శ్రీ వడిసిలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవా రు విశేష అలంకరణతో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. కార్తిక పౌర్ణమి కావడంతో తొలుతగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తాదులు1001 దీపాలతో దీపారాధన, ఆకాశ దీపం,మహా మంగళారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ద్వారా అర్చకులు అక్కడకు వచ్చిన భక్తాదులకు అన్నదాన ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా బేవినహళ్లి ఆనంద్ నియామకం



**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా హిందూపురం నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు బేవినహళ్లి ఆనంద్ ను నియమించారు.ఈ సంద ర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఆనంద్ టిడిపి బలోపేతంతో పాటు ప్రజా సంక్షేమానికి తన వంతు కృషి చేస్తూ ప్రధానంగా వాల్మీకుల అభ్యున్నతి కోసం సాయ శక్తుల కృషి చేశారు. ఆనంద్ సేవలను గుర్తించిన టిడిపి అధిష్టానం వాల్మీకి కార్పొరేషన్ లో చోటు కల్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి కార్పొరేషన్ లో డైరెక్టర్ గా ఎంపిక చేయడానికి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి నాయకులకు ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ల హెూదాను
# మాతృ శాఖలో కలపండి
### ఇంజనీరింగ్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల ద్వారా ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గ్రామస్థాయి నుండి ఇంజనీరింగ్ పనులపై పట్టు సాధించడానికి ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. నూతన ఇంజనీరింగ్ విధానంతో గ్రామస్థాయి నుండి క్షేత్రస్థాయిలో విప్లమైన మార్పులు తీసుకురావడానికి గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉన్నతమైన విద్యను అభ్యసించినటువంటి టెక్నికల్ కోర్స్ లతో ఇంజనీరింగ్ వ్యవస్థలో ఎంతోమంది బీటెక్ ఎంటెక్ పూర్తి చేసిన అభ్యర్థులను గ్రామ సచివాలయం ద్వారా ఇంజనీరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశార్నుకానీ ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఐదు నెలల కాలంలో గ్రామ సచివాలయం ఉద్యోగస్తులైన ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ప్రభుత్వం వివిధ రకాల సర్వేలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినియోగించడంతో అధిక పని భారంతో గ్రామస్థాయిలో ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం సీసీ డ్రైనేజీ నిర్మాణం హౌసింగ్ తదితర ఇంజనీరింగ్ కు సంబంధించిన పనులపై శ్రద్ధ వహించలేకపోతున్నామని తద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇంజనీరింగ్ పనులపై పట్టు కోల్పోతూ నాణ్యతను పర్యవేక్షించలేని స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై అధిక పని భారం మోపడం వల్ల ఇంజనీర్ అసిస్టెంట్ల ఉద్యోగం గోచరంగా మారిందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఉద్యోగస్తులను కూటమి ప్రభుత్వం



ఇంజనీరింగ్ టెక్నికల్ పనులకు ఉపయోగించుకోకుండా వివిధ రకాలైన నాన్ టెక్నికల్ పనులకు పెన్షన్ పంపిణీ హౌస్ జియో టాకింగ్ లాంటి తదితరులు పనులను అప్పగించడం వలన ఉపయోగించుకోవడం వల్ల అధిక పని భారంతో పాటు టెక్నికల్ పనులైన ఇంజనీరింగ్ పనులపై శ్రద్ధ వహించలేకపోతున్నారని మైలారప్ప అన్నారు. గ్రామ సచివాలయంలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను గుర్తించి ప్రభుత్వం నిర్దిష్టమైన ఇంజనీరింగ్ పనులకు ఉపయోగించాలని ఆయన అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉద్యోగులను బద్దీకరణ చేసి పదోన్నతులు కల్పించాలని అదేవిధంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఉద్యోగం అనేది గ్రామస్థాయి నుండి ఇంజనీరింగ్ విబాగా శాఖలో గ్రామీణ నీటి సరఫరా పంచాయతీరాజ్, హౌసింగ్, ఇరిగేషన్ ఆర్ అండ్ బి ఇలా అన్నింటిలోనూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పాత్ర ఉంటుందని కావున పద్ధతిలపై మాతృ శాఖలలో అవకాశం కల్పించే విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఉన్నత అధికారులు చలనం లేకపోవడం చాలా బాధాకరమని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లపై అనేక రకాల సర్వేల పేర్లతో అధిక పని భారాన్ని తగ్గించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించి ఐదు రకాల ఇంజనీరింగ్ పనుల మాతృ శాఖలో కలపాలని,లేదంటే గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉద్యోగం అగమ్య గోచారంపై ఉద్యమాలు చేపడతామని జిల్లా ప్రెసిడెంట్ మైలారప్ప హెచ్చరించారు.

## జీ తెలుగులో.. ఆయ్!




**అనంతపురం, మేజర్ న్యూస్ :** నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటించిన ఆయ్.. ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందని జీ తెలుగు బృందం ఒక ప్రకటనలో తెలిపింది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం కూడా మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. టాలీవుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా, థియేటర్లో సూపర్హిట్గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందకు వచ్చేస్తోందన్నారు. ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో చూడాలని, ఈ సినిమా కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుందనీ మిస్ కాకుండా చూడాలని కోరారు.



## రాష్ట్ర బడ్జెట్లో
# చేనేత కార్మికులకు అన్యాయం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్లో చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎన్.శ్రీరాములు, పి.గోవిందు విమర్శించారు. శుక్రవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.2.94 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి చేనేత కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయింపు శూన్యమన్నారు. పవర్‌లూమ్స్ పెరిగిపోవడంతో చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని, కార్మికులు నేత పని వదిలివేసి ఇతర కూలీ పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో చేనేత కార్మికులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నారా లోకేష్ కూటమి గెలిస్తే నేతన్నలకు రూ.30వేలు ఇస్తామని, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు ఇస్తామని, నేసిన చీరలకు మర్కెటింగ్ కల్పిస్తామని,ముడిసరుకుల పట్టు, నూలుకు రాయితీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,90శాతం సబ్సిడితో మగ్గం పరికరాలు ఇస్తామని అధికారంలోకి వచ్చాక విస్మరించారని ధ్వజమెత్తారు. చేనేతలకు బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. చేనేతలకు ఎన్ఎస్ఎఫ్‌డిసి సబ్సిడి రుణాలు మంజూరులో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు నేసే మధు, రాధాకృష్ణ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు వాడ ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం నవంబర్ నెల కార్తీక మాసోత్స వం నిర్వహించడం ఆనవాయితీగా జరుగు తుంది. అందులో భాగంగా నే శుక్రవారం మండలం లోని శివాలయాలు, దేవాలయాలలో ఉదయం నుంచే భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవం వెలిగించి భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దీంతో దేవాలయాలు మహిళా భక్తులతో ఉదయం నుంచి సాయంత్రం దాకా కిటకిటలాడాయి. దేవునికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి కాయ, కర్పూరం వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



## ఎమ్మార్పీఎస్ మహాసభకు తరలిన మాదిగలు

**హిందూపురం మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలో శనివారం జరుగు ఎమ్మార్పీఎస్ సత్కార మహాసభకు హిందూపురం నుండి శుక్రవారం భారీగా మాదిగలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గొల్లపురం గంగాధరప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. జై మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేస్తూ టాటా సుమో వాహనాల్లో అనంతపురం పట్టణానికి తరలి వెళ్లారు.ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ సత్కర్ మహాసభలో పాల్గొని మాదిగల అభివృద్ధి గురించి ప్రసంగించడం జరుగుతుందని గొల్లపురం గంగాధర్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు,ఉద్యమాలు చేసిన కె ఎస్ బాబు ఆశయానికి అనుగుణంగా ఆర్ జె ప్రకాష్ మాదిగల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టులో ఫీల్ దాఖలు చేశారని తద్వారా అత్యున్నత సుప్రీం కోర్ట్ న్యాయస్థానం మాదిగల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ రిజర్వేషన్ కు అనుకూలంగా తీర్పుఇవ్వడం జరిగిందన్నారు.

## పిల్లలకు గ్రంథాలయాలు చాలా అవసరం...
### గ్రంథాలయ అధికారి శిరీష



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగం గా రెండవ రోజు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ తారాచంద్రనాయక్ విచ్చేసి సరస్వతి దేవి పూలమాల వేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిణి శిరీష మాట్లాడుతూ పుస్తకం పఠనం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ గ్రంథాలయంలో వున్న అన్ని రకాల పుస్తకాలు పత్రికలు వుంటాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పురం అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కిఫాయతుల్లా నియామకం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ సత్య సాయి జిల్లాలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు గాను ఐదు మంది కోఆర్డినేటర్లను నియమించారు. హిందూపురానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్గా యం.ఈ.కిఫాయతుల్లాను నియమితులయ్యారు. ఈ సందర్భముగా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ నాపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులు, పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ, సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యంయచ్ ఇనాయతుల్లా వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, షర్మిలమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేపేతానికి నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.రాబోవు రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవానికి తీసుకురావడానికి ఎనలేని కృషి చేస్తున్నానని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి కార్యకర్త చేయి చేయి కలిపి
# టీడీపీ సభ్యత్వం నమోదు చేయిద్దాం
### మండల టిడిపి నాయకుడు జయప్రకాష్ గౌడ్

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం మండల టిడిపి నాయకుడు జయప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో చాలా ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అక్టోబర్ 26 2024 నుండి ప్రారంభమైన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మీ స్నేహితులకు మీ బంధువులకు మీ ప్రాంతంలో ప్రతి ఒక్కరిని సభ్యులుగా చేర్పించాలని, కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, శాశ్వత సభ్యత్వం కోసం వచ్చిన విరాళాలను కార్యకర్తల కోసం ఖర్చు పెడుతుంది అని, ప్రతిరోజు లక్షన్నర సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో బాట వెంకటేశు, బ్రహ్మయ్య, గురు గుంట మనోబులు, వెంకటేష్ యాదవ్, జైపూర్ మర్రి స్వామి, ఎంఎం హళ్లి, రాజు, కాంట్రాక్టర్ రామచంద్రపురం వెంకటప్ప, జైపురం సంగప్ప, ఎడమల ధనంజయ, కొడిమి మనోబులు, గండి రామాంజనేయులు, లక్ష్మీనారాయణ వెంకటేశులు, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి

**కూడేరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో ప్రస్తుతం విద్యుత్ చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను విరమించుకోవాలని నిత్యావసర ధరలు తగ్గించాలని మహిళలపై దాడులు ఆపాలని రుచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని గురువారం రోజున డిప్యూటీ తహశీల్దార్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు విద్యుత్ మీటర్లను బిగించమని విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, నేటికి ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. విద్యుత్ చార్జీల పేరుతో 2022-2023 బకాయిలను 7062 కోట్ల రూపాయలను ప్రజల పైన భారాలు మోసి వసూలు చేయడం సరైనది కాదని విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తక్షణమే నిత్యవసర సరుకులు తగ్గించాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని మద్యం పాలసీని సవరణ చేసి టైమింగ్ కుదించాలని సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అపార్ నమోదు సకాలంలో పూర్తి చేయాలి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల విద్యా సంబంధిత సమగ్ర వివరాలు నమోదు, భవిష్యత్తులో వారి అవసరాలు తీర్చడం, ఎటువంటి సమస్యలు ఎదురు కాకుండా ఉండటానికి ప్రభుత్వం అపార్ కార్యక్రమం చేపట్టిందని, వీటిని ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఎంఈఓ రమణప్ప, ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చేపట్టిన అపార్ నమోదును వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఐడి యాల ద్వారా నమోదు చేయడం జరుగుతుందని, ఇందులో విద్యార్థుల పేరు, పుట్టిన తేదీ, వారి విద్య కు సంబంధించిన సర్టిఫికెట్లు, ఫోటో, క్యూఆర్ కోడ్ నమోదు వారి ప్రత్యేక ఐడీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. త ద్వారా విద్యార్థి భవిష్యత్తులో దేశంలో ఎక్కడైనా విద్య కొనసాగించే అవకాశం ఉంటుందని, విద్యార్థుల సమగ్ర వివరాలు అందులో ఉంటాయన్నారు. ఈ ఐడి లో విద్యార్థుల సమగ్ర విద్యా వివరాలు కు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అవసరాలకు గుర్తింపుకు అపార్ ఉపయోగపడుతుందన్నారు. నిరక్షరాస్యత, సాంకేతిక లోపాలు, నమోదులో ఏర్పడిన నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు పుట్టిన తేదీ, పేర్ల నమోదు లో లోపాలు, తల్లిదండ్రుల పేర్లు గ్రామాల పేర్లు తప్పుగా నమోదైన వాటిని సరిదిద్దు కొనడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. విద్యార్థుల వివరాలలో ఎటువంటి లోపాలు ఉన్న సత్వరమే సరిదిద్దుకోవాలని లేనిచో భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనవలసిన పరిస్థితులు ఏర్పడతాయని వారు తెలిపారు.

కార్తీకమాసం శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని అనంతపురం మూడవ రోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరంలో శాస్త్రోక్తంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపనకు పాత్రులయ్యారు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఎస్ఎఫ్ఐ మహాధర్నా

### నవంబర్ 18న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరండి : భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న అన్ని విధాల సమస్యలతో పాటు, పెండింగులో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ్, ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హిరణ్య విలేకరులతో మాట్లాడారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఈ నెల 18న విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. అంతకుమునుపు మహా ధర్నాకు సంబంధించి గోడపత్రికలను విద్యార్థి నాయకులు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ విద్యా దీవెన, వసతి దీవెన కు సంబంధించి రూ.3.480కోట్ల బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదన్నారు. ఇటీవల బడ్జెట్లో పెండింగ్ బకాయిల ఊసే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను ఎస్ఎఫ్ఐ ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందని, అయినా అసెంబ్లీ సమావేశాల్లో పెండింగ్ బకాయిల గురించి చర్చించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.5,387.03కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించడం విద్యార్థులను మోసగించడమేనని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలుపట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అనుమానాలు నెలకొన్నాయని, తక్షణమే తల్లికి వందనం అమలు చేసి వారి అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించి, నెలకు రూ 3 వేల మిస్ చార్జీ పెంచాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. జీవో నెంబర్ 77 తక్షణమే రద్దుచేసి, పీజీ చదివే విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపచేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయికుమార్, మల్లి, సతీష్, మల్లి, ముకిఫ్, అశోక్, బాబు, బన్నీ, సోము తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా విద్యార్థినుల ఇబ్బందులను గుర్తించండి సార్!

### కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి - పిడిఎస్‌యు మల్లెల ప్రసాద్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణంలో కాంపౌండ్ లో పేరుకు పోయిన ముళ్ల కంపలను తొలగించాలని మధ్య లో ఆగిపోయిన నాడు, నేడు పనులను మొదలు పెట్టాలని తహశీల్దార్ ఫణికుమార్‌కి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా నిలిచిపోయిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నాడు, నేడు పనులను మొదలు పెట్టాలని, తరగతుల గదులు లేక చాలా మంది విద్యార్థినీలు, నానా ఇబ్బందులుకు గురవుతున్నారన్నారు. హాస్టల్ గదులు తక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు ఇరుకు గదుల్లోనే ఉంటున్నారని, మరుగుదొడ్లు లేక విద్యార్థినీలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. వంట గదులు, ఫ్యానులు, లైట్స్, బెంచీలు, కుర్చీలు,పేరుకు పోయిన ముళ్ల కంపలను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చేయాలన్నారు. రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో మధ్యలో నిలిచిపోయిన కాంపౌండ్ పనులు అలాగే మేన్ గేట్లు, కూడా లేవు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నాడు, నేడు పనుల్లో కాంట్రాక్టర్లు బిల్లులు పడకు ఇబ్బంది పడుతున్నారు. వారు స్కూల్ పనులను మధ్యలోనే ఆపేశారు. నిలిచిపోయిన పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు కాబట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, మండల అధ్యక్షులు బాబా పకృద్దీన్, కార్యదర్శి మహీంద్రా, ఆనంద్ రాజు, ఇంతియాజ్, పవన్ కళ్యాణ్, శర్మస్ హుస్సేన్, గోపి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువ పల్లి గ్రామమునందు గొర్రెలు చనిపోతున్నాయని గొర్రెల కాపర్లు పశు వైద్యాధికారి రమేష్ కు తెలపడంతో శుక్రవారం కాలువ పల్లి గ్రామాన్ని సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. గొర్రెలు ఏవైనా చనిపోయినప్పుడు వాటిని బయటపడవేయకుండా ఖచ్చితంగా గోతి తవ్వి పూడ్చి పెట్టడంతో ఇతర గొర్రెలకు రోగాలు ఇతర మందులకు సోకకుండా వారించవచ్చునని తెలియజేశారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ, అకస్మాత్తుగా వాతావరణ మార్పులు సంభవించినప్పుడు వ్యాధి నిరోధక శక్తి తగ్గి మరణాలు సంభవించే అవకాశం ఉంటుంది కనుక సీజనల్ టీకాలు వ్యాధి సోకకముందే వేయించుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతము పశు వైద్యశాల బెలుగుప్ప నందు నీలి నాలుక వ్యాధి టీకాలు, పారుడు రోగం టీకాలు, బొబ్బ వ్యాధి టీకాలు,ఆంథ్రాక్స్ వ్యాధి నివారణ టీకాలు కూడా అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు. పశుగణన తనిఖీ : కాలువపల్లి గ్రామంలోని వివిధ గృహాలను దర్శించి పశుగణన గురించి రైతులను ఆరా తీశారు. పశుసంపద వివరాలు ఉన్నది ఉన్నట్టుగా సేకరించాలని, వివిధ జాతులు అనగా తెల్ల పశువులు, నల్ల పశువులు, గొర్రెలు, మేకలు,పందులు, కుక్కలు,కోళ్లు టర్కీ కోళ్ళు బ్రాయిలర్ కోళ్లు, బాతులు మొదలగు అన్ని వివరాలు ప్రతి ఇంటిలో కూడా అడిగి వివరాలు కచ్చితంగా సేకరించాలని పశుగణన అధికారులకు డాక్టర్ రమేష్ సూచించారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మవారు కు ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఓబులాపురం మహాలక్ష్మి అమ్మవారు కు శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం నుంచి కుంకుమార్చన, గంగపూజ,గో పూజ, ప్రత్యేక హొమాలు అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## అవార్డు గ్రహీతకు అభినందనల వెల్లువ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడుకు మదర్ థెరిస్సా అవార్డును రాయచోటికి చెందిన సోమరాజులు ఫౌండేషన్ వారు సన్మానించి అవార్డులు బహుకరించారు. దీంతో నల్లమాడ మండల వ్యాప్తంగా డాక్టర్ నాగభూషణం నాయుడు కు అభినందనలు వెల్లువెత్తాయి. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తో పాటు తన క్లినిక్ లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించిన సోమరాజు ఫౌండేషన్ వారు బుట్టి నాగభూషణం నాయుడు ను గుర్తించి అందజేయడం పట్ల పలువురు పార్టీలకు అతీతంగా అభినందన తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఆ అధికారులు, నాయకులు ప్రజలు, కార్యకర్తలు ఉన్నారు.

## 18ఏళ్ళు పైబడిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు

### వ్యాధి లక్షణాలు గుర్తించిన వారికి మెరుగైన వైద్య సేవలు

### వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా 18 ఏళ్ల పైబడిన వారందరికీ ఈ నెల 14 నుంచి యూనివర్సల్ కామన్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ పి వి అనికేత్, హెల్త్ ఎడ్యుకేటర్ యు వెంకటరమణ తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నింబగల్ గ్రామంలో చేపట్టిన యూనివర్సల్ కామన్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని డాక్టర్ అనికేత్ క్షేత్ర క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనికేత్ మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రోగాలతో పాటు క్యాన్సర్ మహమ్మారి సోకి ఎక్కువమంది మృతి చెందుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ చాప కింద నీరులా విస్తరిస్తోందని, క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరుగుపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తొలి దశలోనే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించి క్యాన్సర్ ను సమూలంగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం స్క్రీనింగ్ పరీక్షలకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లను గుర్తించేందుకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు సంబంధించి ఎంఎల్ హెచ్పి, సచివాలయ ఏఎన్ఎం, ఆశా కార్యకర్త ఒక బృందంగా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి స్క్రీనింగ్ చేయనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి 18 ఏళ్లు పైబడిన వారందరికీ ఆరోగ్య పరీక్షలు చేస్తారని, వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వారి వివరాలు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. బాధితులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీంతో వ్యాధులను పూర్తిగా లేదా పాక్షికంగా నయం చేసుకునే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్స్ భుజించరాదని, అదేవిధంగా పొగాకు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని చెప్పారు. పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, సూపర్వైజర్లు చౌడప్ప, నాగరత్న, ఆరోగ్య సహాయకుడు ఎం. ప్రసాద్ రావ్, ఎం ఎల్ హెచ్ పి మౌనిక, ఆశా కార్యకర్తలు ఉమాదేవి, శాంత కుమారి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బాలాజి ఎంబిఏ కళాశాల జరిగిన ప్రాంగణ నియమకాలలో

# 22 మంది విద్యార్థుల ఎంపిక




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం రుద్రం పేట శ్రీ బాలాజి ఎం బి ఏ కళాశాలలో శుక్రవారం జరిగిన ప్రాంగణ నియయకాలలో 150 యంది విద్యార్థిని విద్యార్థులు ప్రాంగణ నియయకాలను హాజరు కాగా అందులో 22 నుంది విధ్యార్థులు ఎంపిక అయినట్లు కళాకాల కళాకాల ప్రిన్సిపల్ డా. ఎం. సుబ్బారావు తెలిపారు. సాగిలిటీ అనే బహుశ జాతీయ కంపెనీ కళాశాలలో వ్రాత పరిక్ష, బృంద చర్చలు, మౌఖిక ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ డా. పల్లె కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతి విధ్యాధి ఉష్ణోగం సాంధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు విద్యార్థులు మరింత సాంకేతికతను పెంపొందించుకోవాలని ఉద్యోగ ప్రాంగణ నియామగాలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు తెలియచేసారు. ప్రాంగణ నియామకాలలో ఎంపిక అయిన విధ్యార్థులు బెంగళూరు కేంద్రంగా 2,50,000 లక్షలు వార్షిక వేతనంతో పనిచేయవలసి ఉంటుంది. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను కళాశాల చైర్మన్ ప్రిన్సిపాల్ యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి అభినందించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ అత్యాధునికమైన మౌలిక వసతులను మానవ వనరులను మరియు సాంకేతిక పరిజ్ఞానమును పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్నప్పుడే ఉద్యోగం పొందడానికి సులభతరంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు సెక్యూరిటీ కంపెనీ మానవనుల అధికారి బి.ఆర్ రఘురాజు మాట్లాడుతూ అన్ని రంగాలలో నైపుణ్యం విషయపరిజ్ఞానమును సాధించవలసి ఉంటుందని తెలియజేశారు విద్యార్థుల నైపుణ్యం పట్ల సంతృప్తి పరిచారు ఈ కార్యక్రమంలో ప్రాంగణ నియామకాల అధికారి బాబా ఫక్రుద్దీన్ డాక్టర్ వాయిదా శివకుమార్ విభాగాధిపతి సునీల్ కుమార్ కళాశాల తదితరులు పాల్గొన్నారు.

# భూ బకాసురుడు హుస్సేన్ నుంచి కాపాడండి..




### రిలే దీక్ష చేపట్టిన బాధిత రజకులు

### బాధితులకు అండగా రజక హక్కుల పోరాట సమితి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భూ బకాసురుడు హుస్సేన్ నుంచి తమను కాపాడాలని, నగరంలోని జన్మభూమి రోడ్డులో నివాసముంటున్న రజకులు సుంకన్న, రామక్క, సురేఖ, నరసింహులు, పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారి నివాసాల వద్ద రజక హక్కుల పోరాట సమితి నాయకులు, న్యాయవాది పెండేకంటి హనుమన్న ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. 40 ఏళ్లుగా జన్మభూమి రోడ్డులో నివాసముంటున్న తమను ఖాళీ చేయించి, తమ భూమి ఆక్రమించే ప్రయత్నం హుస్సేన్‌తోపాటు కొంత మంది టీడీపీ నాయకులు చేస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అధికార బలంతో తమను ఇబ్బందికి గురి చేస్తున్నారని వాపోయారు. టీఎస్ నెంబర్ 2165-1ఏలో గతంలో తమకు ప్రభుత్వమే పట్టా ఇచ్చిందని బాధితులు తెలిపారు. తమ స్థలంలో ఉన్న బండలను కూడా బలవంతంగా తొలగించారని బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం న్యాయవాది హనుమన్న మాట్లాడుతూ.. బాధిత రజకులకు మద్దతుగా రజక హక్కుల పోరాట సమితి ఉంటుందన్నారు. రజకుల న్యాయమైన హక్కు సాధించుకునేంతవరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న మాట్లాడుతూ.. బాధితుల రజకుల విషయంలో ఎంత దూరమైనా వెళ్తామని తెలిపారు. రజకుల స్థలానికి సంబంధించి వివాదంపై రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని, వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రజక సంఘం నాయకులు ఆందోళన విరమించారు.



### రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులుకు ఘన సన్మానం.

**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్ర స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాడిశెట్టి శ్రీనివాసులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం మడకశిర డివిజన్ ఉపాధ్యాయులు కలిసి పెనుకొండ లోని కాడిశెట్టి శ్రీనివాసులు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా వారు అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి ని శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, అధ్యక్షుడు తాడిశెట్టి శ్రీనివాసులు సత్యసాయి జిల్లా వాసి రాష్ట్ర అధ్యక్షుడు కావడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కాడిశెట్టి శ్రీనివాసులనును కోరారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, గత పిఆర్సీ,డిఏ బకాయిల చెల్లింపు, సిపియస్ రద్దు వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిఆర్సీ ఆలస్యమవుతున్నందున ఐఆర్ ప్రకటించేలా ప్రాతినిధ్యం చేయాలని ఆయనను ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.మారుతి ప్రసాద్,. హెచ్.ప్రదీప్ కుమార్, మారుతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ స్థలాలు విక్రయిస్తున్న

# వారిపై చర్యలు చేపట్టాలి

### సిపిఎం నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం సమీపాన గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా విక్రయిస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని శుక్రవారం సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న డిమాండ్ చేశారు. రాళ్ల అనంతపురం క్రాస్ సమీపంలోని 50, 51, 39, 49 బి సర్వే నెంబర్ల లో గల ప్రభుత్వ భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని తాము ప్రయత్నించగా అడ్డుకోవడం జరిగిందని, ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తెలిపిన వారు ఆ భూమ ప్రభుత్వందని ప్రకటించడం జరిగిందన్నారు. కాగా ప్రస్తుతం కొందరు ప్రభుత్వ భూమిని లక్షలాది రూపాయల కు అక్రమంగా విక్రయిస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వెంకటేష్, ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి బాబు జాన్, రహీం, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలతో దెబ్బతిన్న వరిపంట పొలాలను పరిశీలించిన బండారు కిన్నెరశ్రీ

**శింగనమల(యల్లనూరు),మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ పరిశీలించారు.పంటపొలాల వద్ద వున్న రైతులతో ఆమె చర్చించారు.తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాని నేపథ్యంలో రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కిన్నెరశ్రీ అధికారులను కోరారు.డీసీఎంయస్ ద్వారా అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలని ఆమె సూచించారు. అనంతరం నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె భరోసాను కల్పించారు.ఈ కార్యక్లమంలో రైతులు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివాలయాల్లో కార్తీకమాస పౌర్ణమి శోభ



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాల్లో పెద్ద ఎత్తున మహిళా భక్తాదులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయమే మండలంలోని పెడపల్లి, గౌకనపేట, ఎన్పి కుంట తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహిళలు అభిషేకాలు నిర్వహించడంతోపాటు ప్రమిదలను వెలిగించి మల్లికార్జున స్వామి, శివపార్వతుల ఆశీస్సులను మెండుగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగానే ఆలయ అర్చకులు మహిళా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గతంలో రాయలసీమకు కేటాయించిన ప్రధాన శాఖలన్ని కూటమి ప్రభుత్వం అమరావతికి తరలించి రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తుందని వైఎస్ఆర్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజ శేఖర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నగరంలోని మార్కెట్‌యార్డు సమీపంలోని మార్కెట్ యార్డ్ వద్ద భారత్ ప్రజారైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వై.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రాయలసీమ కు శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం న్యాయ రాజధాని ఏర్పాటు చేసి, హైకోర్టు నేషనల్ లా యూనివర్సిటిని వెయ్యికోట్లతో ప్రారంభించి పనులు మొదలుపెట్టిందన్నారు. లోకాయుక్త ,మానవహక్కుల ,ఎపిఈఆర్సీ ,వక్స్ ట్రిబ్యునల్ ,సిబిఐ ప్రధాన కార్యాలయాలు కర్నూల్ కి కేటాయించి అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి కోసం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాయలసీమలో ప్రారంభోత్సవం కార్యాలయాలన్ని తిరిగి అమరావతికి తీసుకెళ్లి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాయలసీమ లో ఏకపక్షంగా విజయం సాధించింది. అయినా రాయలసీమ కు అన్యాయం చెయ్యడం దారుణం అన్నారు.విభజన చట్టం ప్రకారం అనంతపురం జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరిలో నెలకొల్పి అనంతపురం జిల్లాకి ద్రోహం చేసారన్నారు.ఇప్పటికైనా దేశంలోనే అత్యల్ప వర్షపాతం లో రెండవస్థానం అనంతపురం జిల్లా కొనసాగుతుందని, ఈ జిల్లాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత్ ప్రజారైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మల్లారెడ్డి గోపాల్ శ్రీనివాసులు శివారెడ్డి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనంతకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ రాక

నగరంలో లలిత కళాపరిషత్‌లో మాదిగల ఆత్మీయ సదస్సుకు హాజరు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకులంగా తీర్పు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ నేడు తొలిసారిగా అనంతపురము జిల్లాలో పర్యటించనున్నారు. మందకృష్ణకు భారీ స్వాగతం పలికేందుకు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు నగరంలో ఇప్పటికే ఘనంగా ఏర్పాట్లు చేపట్టారు. మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మాదిగలు ర్యాలీగా బయలుదేరి టవర్‌క్లాక్, సుభాష్‌రోడ్డు, సప్తగిరి సర్కిల్ మీదుగా జెడ్పివద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంటారని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. తదనంతరం లలిత కళాపరిషత్ హాలులో మాదిగల ఆత్మీయ సదస్సులో మందకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని బండారు శంకర్ పిలుపునిచ్చారు.





## హంద్రీనీవా కాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు అందించాలి

డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జల సాధన సమితి నాయకులు.

**మడకశిర,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కరువు ప్రాంతమైన మడకశిర నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని చెరువులకు కెనాల్ ద్వారా హంద్రీనీవా నీటిని నింపాలని జలసాధన సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఉప తహసిల్దార్ లక్ష్మీనరసింహం కు వారు వినతి పత్రం అందజేశారు . అనంతరం. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని తీవ్ర కరువు ప్రాంతమైన నియోజకవర్గానికి హంద్రీనీవా కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించి, అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులకు నీటితో నింపాలని ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా 165 చెరువులకు నీరు ఇవ్వాల్సి ఉండగా గత మూడు సంవత్సరాల క్రితం మడకశిర, మనూరు, హరే సముద్రం, కళ్ళు మరి, చత్రం చెరువులకు మాత్రమే నీరు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు కెనాల్ ద్వారా నీరు ఇవ్వలేదన్నారు. గత రెండు మూడు సంవత్సరాల క్రితం మంచి వర్షాలు వచ్చి చెరువుల నిండాయ అన్నారు. గతంలో మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మడకశిర, హిందూపురం, పెనుగొండ నియోజకవర్గాలలోని చెరువులో నింపాలని గత నెల సెప్టెంబర్ 13వ తేదీన హంద్రీనీవా చీఫ్ ఇంజనీర్ మరియు సూపర్డెంట్ అధికారులకు జలసాధన సమితి ఆధ్వర్యంలో విజ్ఞప్తులు చేశామన్నారు. అధికారులు కాలువ పూడిక తీసి, కంపచెట్లు ను తొలగించి కాలువ మరమ్మత్తులు చేసి నీరు వదులుతామని చెప్పారు, కానీ ఇప్పటికీ పనులు జరగలేదన్నారు. అదేవిధంగా ఆగలి , అమరాపురం మైనర్ కాలువను వెంటనే పూర్తి చేయడానికి నిధులు విడుదల చేసి ఆ మండలాలలో ఉన్న 165 చెరువులకు హంద్రీనీవా నీటితో నింపాలన్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ మరమ్మత్తులకు బడ్జెట్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జలసాధన సమితి అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు ఆనంద రంగారెడ్డి, చైతన్య గంగిరెడ్డి, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పవిత్ర, సోము కుమార్, శ్రీనివాసులు, నర్సే గౌడ, నవీన్, రామకృష్ణారెడ్డి, రాచపల్లి సిద్ధారెడ్డి, మంజునాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ నేతలు ఆర్‌జె ప్రకాష్, కృపాకర్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సమర్థనీయమని.. ఆయా రాష్ట్రాల పరిధిలోనే చేసుకోవచ్చునని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ఇచ్చిన తీర్పును ఏపీలో వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుల్లో ఒకరైన కృపకర్‌లు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో క్రియశీల పాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆర్‌జె ప్రకాష్, కృపకర్‌లకు శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సత్కార సభ జిల్లా మాదిగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సన్మాన సభలో ఆర్‌జె ప్రకాష్, కృపకర్‌లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘకాలం ఉద్యమం సాగిందన్నారు. ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని.. ఎందరో జీవితాలను త్యాగం చేశారన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం ..ఎట్టకేలకు ఈఏడాది ఆగష్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందన్నారు. అయితే తీర్పు ఇచ్చి రెండు నెలలు కావాస్తున్నా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి ముందడుగు వేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. దీంతో ఉద్యోగ,రిజర్వేషన్లల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణకు స్వల్ప కాలిక కమిషన్ వేసి విచారణ తరువాత వెంటనే రాష్ట్ర అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన మాదిగలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాల సోదరులు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు అక్కులప్ప, కెపీ నారాయణస్వామి, బికెఎస్ ఆనంద్,ఆర్‌ఈఎఫ్ రామచంద్రతో పాటు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై ఎస్సీ,ఎస్టీ ప్రజలు అవగాహన పెంచుకోవాలి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ,ఎస్టీ ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటి మాజీ సభ్యులు, న్యాయవాది డా.చెన్నోళ్ల తిరుపాలు పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మవరంలో క్రైమ్ ఇన్విస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సిఐడి) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుపై ఒక రోజు అవేర్నెస్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో తిరుపాలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల పై దాడులను అవమానాలను అత్యాచారాలను నిరోధించుటకై 1989లో అత్యాచారాల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.ఈ చట్టం ఎస్సీ ఎస్టీలకు వెన్ను దండుగా, రక్షణగా, ఉన్న చట్టాన్ని పటిష్టంగా అమలుపరచుకోకుండా నీరుగారుస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో 41 ఏ సిఆర్పిసి నోటీస్ ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చు విధానాన్ని మానుకోవాలన్నారు. జస్టిస్ కె డాక్టర్ పున్నయ్య కమిషన్ సిఫారసులు పటిష్టంగా అమలుపరచి,ఎస్సీ ఎస్టీలపై దాడులు అరికట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐడి శాఖ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా శుక్రవారం రెండవ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఆర్వో మలోలా హాజరై పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఉంచిన వివిధ పుస్తకాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని వర్గాల పాఠకులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన,చిత్రలేఖన ఫోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.